




# విజయభాను






విశాఖపట్నం, శనివారం 03-03-2018 VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION సంపుటి : 41 సంచిక : 169 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## అందరి జీవితాల్లోనూ ఆనందం నిండాలి



న్యూఢిల్లీ : సప్త వర్ణ శోభితమైన హోలీ పండుగ సందర్భంగా రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ దేశ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అందరూ శాంతి, సౌభాగ్యాలతో వర్ధిల్లాలను ఆకాంక్షించారు. హోలీ పర్వదినం సందర్భంగా సాటి ప్రజలందరికీ శుభాకాంక్షలు. రంగల పండుగ హోలీ మన సమాజంలో సమైక్యతా ఉత్సవం. ఈ పండుగ అందరి జీవితాల్లోనూ శాంతి, సౌభాగ్యాలు, ఆనందం నింపాలి అని ట్వీట్ చేశారు.

## ప్రభుత్వరంగ ఉద్యోగులకు శుభవార్త

భువనేశ్వర్ : ఒడిశా రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు, పింఛనుదారులు, ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులకు హోలీ మరిన్ని సంతోషాలను మూటగట్టి తెచ్చింది. ఏడో వేతన సవరణ సంఘం సిఫారసులను అమలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడంతో వీరందరూ రెట్టించిన ఉత్సాహంతో హోలీ సంబరాలు చేసుకుంటున్నారు. 2016 జనవరి ఒకటి నుంచి ఈ సిఫారసులను అమలు చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ సిఫారసులను ప్రభుత్వోద్యోగులకు గత ఆగస్టులో అమలు చేశారు. ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ వీటిని ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులకు కూడా విస్తరించారు.

## ఎన్‌కౌంటర్‌పై హైకోర్టులో అత్యవసర పిటీషన్

హైదరాబాద్: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని వెంకటాపురం మండలం సరిహద్దులోని తడపలగుట్ట-పుజారికాంకేడు అటవీ ప్రాంతంలో పోలీసులకు-మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల ఘటనపై పౌరహక్కుల సంఘం హైకోర్టులో అత్యవసర పిటిషన్‌ను దాఖలు చేసింది. మృతదేహాలను సరైన పద్ధతిలో భద్రపరిచేలా ఆదేశించాలని పిటిషన్‌లో పేర్కొంది. అదేవిధంగా కుటుంబ సభ్యుల సమక్షంలో ఫోరెన్సిక్ నిపుణుల బృందంతో శవపరీక్షలు నిర్వహించాలని కోరింది. ఎన్‌కౌంటర్‌లో పాల్గొన్న పోలీసులపై హత్యకేసు నమోదు చేయాలంది. పౌరహక్కుల సంఘం పిటిషన్‌ను హైకోర్టు శుక్రవారం మధ్యాహ్నం విచారణకు చేపట్టనున్నట్లు సమాచారం.

## తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో

# భారీ ఎన్‌కౌంటర్

- ఎదురుకాల్పుల్లో 12 మంది మావోయిస్టుల హతం
- ముఖ్యనేత హరిభూషణ్ ఉన్నట్లు సమాచారం
- పోస్టుమార్టం నిమిత్తం భద్రాచలానికి తరలింపు
- మృతుల సంఖ్య పెరిగే అవకాశం
- ముగ్గురు గ్రేహౌండ్స్ కానిస్టేబుళ్లకు తీవ్ర గాయాలు
- సంఘటనా స్థలానికి చేరుకున్న ఎస్పీ, సిబ్బంది
- సమీప గ్రామాల్లో జల్లెడపడుతున్న సైన్యం



జయశంకర్ భూపాలపల్లి: తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతంలో భారీ ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. పోలీసులతో జరిగిన ఎదురుకాల్పుల్లో 12 మంది మావోయిస్టులు మృతిచెందారు. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉంది. ఈ కాల్పుల్లో ముగ్గురు గ్రేహౌండ్స్ కానిస్టేబుళ్లు సైతం తీవ్రంగా గాయపడ్డారు. వీరిని చికిత్స నిమిత్తం భద్రాచలం ఆస్పత్రికి తరలించారు.

జయశంకర్ భూపాలపల్లి జిల్లా వెంకటాపురం మండలం సరిహద్దులోని తడపలగుట్ట-పుజారికాంకేడు అటవీ ప్రాంతంలో పోలీసులకు-మావోయిస్టులకు మధ్య ఈ ఎదురుకాల్పులు జరిగినట్లుగా సమాచారం. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను భద్రాచలం ఏరియా ఆస్పత్రికి తరలించ తరువాయి 2లో

# విభజన గాయాలు మానలేదు



- ప్రత్యేక హోదా వద్దని ఎప్పుడూ చెప్పలేదు
- హెూదాకు సమానమే ప్యాకేజీ అంటే ఒప్పుకున్నా
- ఆంధ్రాకు కాదని ఇతర రాష్ట్రాల్లో అమలు ఎలా?
- కేంద్రం ఏదో చేస్తుందనుకోవడం భ్రమే
- తెదేపా పార్లమెంటరీ సమావేశంలో సీఎం

అమరావతి: విభజన జరిగి నాలుగేళ్లయినా ఆ గాయాలు ఇంకా మానలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. విభజన వల్ల ఆంధ్రప్రదేశ్‌కు ఎదురుదెబ్బ తగిలిందన్నారు. అమరావతిలో చంద్రబాబు అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ సమావేశం కొనసాగుతోంది. ఈ సమావేశానికి పార్టీ ఎంపీలు, పలువురు మంత్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు ఒక్కో ఎంపీ నుంచి అభిప్రాయాలు సేకరించారు. ఈ సందర్భంగా తరువాయి 2లో



# ఏపీకి చేసినంత సాయం ఏ రాష్ట్రానికీ చేయలేదు!



- పరస్పర సహకారంతోనే ఏపీ సమగ్రాభివృద్ధి సాధ్యం
- హెూదాకన్నా ప్యాకేజీ ద్వారా ఎక్కువ నిధులిస్తున్నాం
- భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కంభంపాటి హరిబాబు

అమరావతి: స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఈ మూడున్నరేళ్ల కాలంలో దేశంలో ఇంతవరకు ఏ రాష్ట్రానికి చేయనంత సాయం కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు చేసిందని రాష్ట్ర భాజపా అధ్యక్షుడు, ఎంపీ కంభంపాటి హరిబాబు అన్నారు. ఈ విషయంలో ఎవరైనా పరిశోధన చేసి వాస్తవం తెలుసుకోవచ్చని సూచించారు. మూడు రాష్ట్రాలకు ప్రత్యేక హోదా పొడిగించినట్లు చెబుతోన్న నేతలు- ఆయా రాష్ట్రాలకు చెందిన వివరాలు, ఆధారాలు తనకు ఇస్తే తాను కూడా రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని గట్టిగా పట్టుబడతానన్నారు. విజయవాడలో నిర్వహించిన కృష్ణా జిల్లా- విజయవాడ నగర భాజపా కార్యకర్తల సమావేశానికి హరిబాబు ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పర సహకారంతోనే ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధి సాధ్యమవుతోందనే విషయాన్ని కార్యకర్తలకు సమగ్రంగా వివరించారు. రాష్ట్ర పునర్విభజన చట్టంలో పొందుపరిచిన అంశాలు, రాష్ట్రాభివృద్ధిని కాంక్షిస్తూ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు, ఇవ్వని వాగ్దానాలను సైతం నెరవేరుస్తోందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేయాల్సిన పని చేయకుండా ఇప్పుడు మళ్లీ కేంద్రంలో అధికారంలోకి వస్తే రాష్ట్రానికి ప్రత్యేక హోదాపై సంతకం చేయిస్తామని ప్రకటన చేయడం ప్రజల్ని మోసగించడమేనని ధ్వజమెత్తారు. జాతీయ ప్రాజెక్టుగా పోలవరం నిర్మాణానికి కట్టుబడి ఉన్నామని- ఇప్పటికే ముంపు మండలాలను తెలంగాణ రాష్ట్రం నుంచి విడదీసి ఆంధ్రప్రదేశ్‌లో కలిపి పనుల వేగవంతానికి సహకరిస్తున్నామని చెప్పారు.

పోలవరంపై మాట్లాడే హక్కు కాంగ్రెస్ పార్టీకి లేదన్నారు. రాష్ట్రానికి చెందిన ఐదు అంశాలు మాత్రమే కేంద్రం ముందు పరిష్కారం కోసం ఉన్నాయన్నారు. దుగరాజపట్నం పోర్టు విషయంలో నిపుణుల కమిటీ సూచన మేరకు ప్రత్యామ్నాయ స్థలం చూపించాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరామని, కడప ఉక్కు కర్మాగారం విషయంలోనూ కమిటీ తరువాయి 2లో

## పార్లమెంట్ సమావేశాలపై టీ-నేతలతో సీఎం కేసీఆర్ సమావేశం



- విభజన హామీలకై డిమాండ్
- రైతులకు బీమా ప్రకటించాలి
- కేంద్ర బడ్జెట్ ఆశాజనకంగా లేదు
- నిజామాబాద్ ఎంపీ కవిత

హైదరాబాద్: పార్లమెంట్లో అనుసరించాల్సిన వ్యూహాలపై ముఖ్యమంత్రి కేసీఆర్ నేడు పార్లమెంట్ సభ్యులతో సమావేశం తరువాయి 2లో






# టీడీపీ పార్లమెంటరీ సమావేశంలో టీడీపీ గర్జన

### విభజన హామీలపై అవసరమైతే కోర్టుకెళ్తాం

**ఎంపీ గల్లా జయదేవ్**



అమరావతి: తెదేపా పార్లమెంటరీ పార్టీ సమావేశం అమరావతిలో ముగిసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో జరిగిన ఈ సమావేశం ముగిసిన అనంతరం ఎంపీలు మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపీ గల్లా జయదేవ్ మాట్లాడుతూ.. రాష్ట్ర విభజన జరిగి నాలుగేళ్లు గడిచింది. నాలుగో బడ్జెట్‌ను కేంద్రం ప్రవేశపెట్టింది. రాష్ట్ర విభజన హామీలను నెరవేర్చాలని మేం ఏం మాట్లాడామో అంతా చూశారు. ఆర్థికబిల్లు ముందే టేబుల్ చేశారు. మళ్లీ అది చర్చకు వచ్చినప్పుడు సవరణలు ఉంటే ఆ రోజే తెలుస్తుంది. దానిలో ఏపీకి ఫలానా హామీలు నెరవేర్చేందుకు కేటాయింపులు చేస్తామని చెబితే మంచిది. లేకపోతే దాన్నీ వ్యతిరేకిస్తాం. విడతలవారీగా మేం పోరాటం చేస్తాం. వైకాపా వాళ్లు ప్రత్యేక హోదా మాత్రమే అడుగుతున్నారు. ప్రత్యేక ప్యాకేజీలో అన్నీ ఇస్తామన్నారు కాబట్టే తరువాయి 2లో

### హామీలు అమలు చేసేవరకూ పోరాటం

**ఏపీ తోట నరసింహం**



అమరావతి: ప్రజల మనోభావాలను దృష్టిలో పెట్టుకొని మేం సభలో మాట్లాడాం. తెదేపా సభ్యులమంతా ముక్తకంఠంతో ప్రజల ఆవేదనను తెలిపాం. ఆఖరి రోజున అరుణ్ జైట్లీ, అమిత్‌షా, సుజనా చౌదరి వీరంతా కలిసి కూర్చొని విధివిధానాలపై చర్చించారు. మనం చూశాం. కానీ, 15 రోజుల గడువు అనుకున్నాం. ఈ రోజు వరకూ కేంద్రం నుంచి ఏపీకి నిధుల కేటాయింపులు, ఇతర అంశాల్లో సాయం చేసిన పరిస్థితి కనబడటంలేదు. దీనిపై సీఎం సమక్షంలో ప్రజల ఆవేదనను వ్యక్తీకరించాం. దానిలో భాగంగా ఏపీకి రావాల్సినవన్నీ కేంద్రాన్ని కోరుతున్నాం. హేతుబద్ధతలేని విభజనతో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది. అప్పట్లో కాంగ్రెస్ విభజించింది. భాజపా మద్దతు ఇచ్చింది. అందువల్ల ఇద్దరూ కలిపి ప్రత్యేక హోదా ఇస్తామని ప్రకటించారు. పార్లమెంట్‌లో ఈ బిల్లును ఆమోదించారు. ఆ రోజు చేసిన తరువాయి 2లో

### ప్రజావాణిని వినిపిస్తాం

**ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు**



అమరావతి: ఏపీ హక్కుల కోసం పోరాడే విధంగా లోపలా బయటా నిరసన తెలిపాం. దానిపై కేంద్రం స్పందించి కొన్ని నిర్ణయాలు తీసుకుంటారనే ఆశ ఉండేది. తర్వాత జరిగిన ఏ చర్చల్లోనూ చెప్పిన మాటలు చెప్పడమే తప్ప హక్కులపై స్పష్టంగా అడుగుతున్న దానికి సమాధానం కేంద్రం నుంచి రాలేదు. మార్చి 5నుంచి సమావేశాలు ప్రారంభం అయిన తర్వాత ఒత్తిడిని తీవ్రతరం చేస్తాం. దేశంలోని అన్ని రాజకీయ పార్టీలకు ఏపీ తాలుకూ పరిస్థితిని వివరించేలా లేఖ రాస్తాం. హామీలు సాధించేందుకు ఉద్యమం చేయాల్సిన అవసరం రాష్ట్రానికి ఎందుకు వచ్చిందనేది లేఖలో స్పష్టంగా వివరిస్తాం. ఎంపీలకు, రాజకీయ పార్టీల ప్రతినిధులకు పార్లమెంటరీ పార్టీ తరపున సీఎం చంద్రబాబు దిశానిర్దేశంతో లేఖలు రాస్తాం. విభజన జరిగినప్పుడు ఉన్న పార్టీలన్నీ దీనికి బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఈ తరువాయి 2లో

# దళిత తేజం కార్యక్రమం



భీమునిపట్నం : తగరపువలస లో, బంగ్లామెట్ట,కొండపేట తదితర ప్రాంతాల్లో దళిత తేజం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ తెదేపా అధ్యక్షులు కొప్పలరమేష్, గంటా ప్రతినిధి సి.హెచ్. విజయ్ బాబు, ఎంపిపి యరబాల కృష్ణవేణి, భీమిలి మార్కెటింగ్ కమిటీ చైర్మన్ కోరాడ నాగభూషణం, ఎస్సీ సెల్ అధ్యక్షులు రవ్వవెంకటరావు తదితరులు ముందుగా ఆయా ప్రాంతాల్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తరువాత చిట్టివలస లో ఉన్న దుర్గాదేవి ఆలయంను ప్రారంభించి, తగరపువలస జంక్షన్లో ఉన్న షిర్డీసాయిబాబా ఆలయవార్షికోత్సవంలో పాల్గొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు కురిమిన లీలావతి, భీమిలి టిడిపి డివిజన్ అధ్యక్షు గంటానూకరాజు,తెలుగు యువత అధ్యక్షులు తమ్మినసూరిబాబు, టొంపల సూరిబాబు, నరవ రామారావు, వాడ్రలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సంపత్ వినాయక కళ్యాణ మహెూత్సవం



గాజువాక: శ్రీనగర్ అఫీషియల్ కాలనీలో గల శ్రీశ్రీశ్రీ సంపత్ వినాయక స్వామి ఆలయ నవమ వార్షికోత్సవాలు సంధర్బంగా శుక్రవారం సిద్ది, బుద్ది సమేత సంపత్ వినాయక స్వామి వారి కళ్యాణమహెూత్సవం వైభవంగా జరిగింది. ఆలయ ప్రధాన ఆర్చకులు బ్రహ్మశ్రీ జాడ శ్రీనివాస శర్మ పర్యవేక్షణలో వేదపండితులు కళ్యాణ మహెూత్సవాన్ని నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం 12గం.నుంచి అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం 4గం.లకు ఆలయ ప్రాంగణం నుంచి కళ్యాణ ఉత్సవ మూర్తుల ఊరేగింపు జరిగింది. వెంకటేశ్వర భక్తమండలి ఆధ్వర్యంలో కొలాట ప్రదర్శన, భజనలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి ప్రతినిధులు ఏ.లక్ష్మణ్‌రావు, కె.వి.రమణారెడ్డి సత్తి శ్రీనివాసరెడ్డి, మహాలక్ష్మినాయుడు, ప్రభాకర్‌రావు, బాబ్జి,కాలనీ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## సిరియాలో శాంతి చేకూరాలి

### ఎస్ఎంఎస్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

కాకినాడ : సిరియాలో జరుగుతున్న మారణహోమాన్ని వెంటనే ఆపి ప్రపంచ శాంతిని కాపాడాలని సోషల్ మీడియా ఫర్ సొసైటీ ఆధ్వర్యంలో తూర్పుగోదావరి జిల్లా పిఠాపురంలో కొవ్వొత్తుల ప్రదర్శన చేపట్టారు. సిరియా దేశంపై జరుగుతున్న దాడుల్లో చిన్నారులు, అమాయక ప్రజలు తీవ్రగాయాలు పాలవడం... ప్రాణాలు కోల్పోవడం వంటి సంఘటనలు తీవ్రంగా కలచి వేస్తున్నాయని సోషల్ మీడియా ఫర్ సొసైటీ (ఎస్ఎంఎస్) సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు.సిరియాలో హత్యా కాండను ఆపాలి...ప్రపంచశాంతిని కాపాడాలంటూ నినాదాలు చేసారు.

స్థానిక కోటగుమ్మం సెంటర్ నుండి ఉప్పాడ సెంటర్ వరకు సాగిన ర్యాలీలో ఎస్ఎంఎస్ సభ్యులు, మానవతావాదులు,వివిధ ప్రజాసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సాంస్కృతిక ఉత్సవం చక్రవ్యూహ్



రఘు కలిదిండి

విజయనగరం: స్థానిక రఘు విద్యా సంస్థల నిర్వహణలో రెండు రోజుల మేథో, సాంకేతిక, సాంస్కృతిక ఉత్సవం చక్రవ్యూహ్ 2018ను నేటి నుంచి నిర్వహిస్తున్నట్లు విద్యాసంస్థల చైర్మన్ కలిదిండి రఘు తెలిపారు. శనివారం ఉదయం నుంచి కళాశాలలో పేపర్ ప్రజెంటేషన్, పోస్టర్ ప్రజెంటేషన్, రోబోటిక్ పోటీలు, వర్క్‌షాప్‌లు తదితర మేథోపరమైన కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు.

కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సాంస్కృతిక వేదికపై రాక్‌బాండ్, గీతాలాపన, నృత్య పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. రెండు రోజుల వార్షిక కార్యక్రమంలో తమ విద్యాసంస్థల విద్యార్థులతో పాటు దేశం నలు మూలల నుంచి పెద్ద సంఖ్యలో విద్యార్థులు హాజరవుతున్నారన్నారు.



హాజరు కానున్న ఇండియన్ ఐడల్ రేవంత్

శనివారం సాయంత్రం జరిగే సాంస్కృతిక వేడుకల కార్యక్రమానికి ఇండియన్ ఐడల్ విజేత ఎల్.వి రేవంత్ హాజరుతున్నారన్నారు. తన గానంతో విద్యార్థులకు అలరిస్తారన్నారు. ఆదివారం జరిగే ముగింపు వేడుకల్లో అంతర్జాతీయ ఖ్యాతి గాంచిన రాజస్థాన్‌కు చెందిన డిజె రవిష్ పాల్గొంటారన్నారు. సాధారణ విద్యా విధానానికి భిన్నంగా విద్యార్థులు తమ సామర్థ్యాలను ప్రస్ఫుటం చేసే విధంగా రెండు రోజుల వార్షిక మేధో,సాంస్కృతిక సమ్మేళనాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించడం కార్యక్రమ ప్రధాన ఉద్దేశమన్నారు.

# మార్చి 4న ఛలో ఆర్.కె.బీచ్

### లోక్‌సత్తా పిలుపు




మాట్లాడుతున్న లోక్‌సత్తా రాష్ట్ర అధ్యక్షులు

విజయనగరం: ఉత్తరాంధ్ర ప్రజల ఆకాంక్షలైన రైల్వేజోన్, హైకోర్ట్ బెంచ్, విశాఖ మెట్రోలైన్ తదితర సమస్యల సాధనలకై మార్చి నాలుగం తేదీన ఉత్తరాంధ్ర చర్చావేదిక కన్వీనర్ కొణత రామకృష్ణ పిలుపుమేరకు నిర్వహిస్తున్న ఛలో ఆర్.కె.బీచ్ కార్యక్రమానికి యువతరం ముందుకు రావాలని లోక్‌సత్తాపార్టీ రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జీ పిలుపునిచ్చారు. శుక్రవారం తన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదివారం సాయత్రం బీచ్ వద్ద కొవ్వొల ర్యాలీ జరుగుతుందని తెలిపారు. విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్, విశాఖ స్టీల్ ప్లాంట్‌కు క్యాప్టెల్ మైన్స్, ఎయిమ్స్ ఆసుపత్రిగిరిజన విశ్వ విద్యాలయం, స్వయం ప్రతిపత్తిగల ప్రాంతీయ మండలి ఏర్పాటుచేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు అన్ని రాజకీయ పార్టీలతో పెద్దఎత్తున నిరసన ఏర్పాటు జరిగిందని తెలిపారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజక్ట్ పనులు వెంటనే ప్రారంభిం చాలని గోదావరితో మహానదిని అనుసంధానం చేయవలసిన అవసరముందని ఆయన అభిప్రాయపడ్డారు. తద్వారా 24 లక్షల ఎకరాల వ్యవసాయ భూమికి సాగునీటి సదుపాయం కల్గుతుందని వివరించారు. విభజన హామీలు నెవవేరాలంటే యువత కూడా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు భీపల్లి భాస్కర్, జామి ఎర్నిబాబు తదితరులు పాల్గొన్నారు.

# పాలకు పదేళ్ళు-గుండెనిండా గజళ్ళు



సన్మాన గ్రహీత గజల్ వినోద్



విజయనగరం: కళలకు కాణాచీగా వాసికెక్కిన విజయనగరం నుంచి మరో కళాకారులు గజల్ యువ గాయకుడు గజల్ వినోద్ రావటం పదేళ్ళలో తనొక స్థానాన్ని దక్కించుకోవటం ఆనంద దాయకమని రాష్ట్ర ప్రభుత్వ సలహా దారులు డాక్టర్ కె.వి.రమణాచారి అన్నారు. హైదరాబాద్ లోని ఆనందలహరి సాంస్కృతిక సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో విజయనగరం కళాకారులు గజల్ వినోద్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంధాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ అయాచితం శ్రీధర్, సర్థ డిజిటల్ స్టూడియో ఎం.డి.రవి కనగా, రచయిత, సినీనటులు పి.జనార్ధన్ ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. అనంతరం గజల్‌వినోద్ కార్యక్రమం జరిగింది. తన గాన లహరితో సభికులను ఆనంద పరవశుల్ని చేశారు.

# మొదటి పేజీ తరువాయి

## తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో భారీ ఎన్‌కౌంటర్

నున్నారు. మృతుల్లో తెలంగాణ మావోయిస్టు పార్టీ సెక్రటరీగా పనిచేస్తున్న హరిభూషణ్ ఉన్నట్లుగా సమాచారం. పూజారికాంకేడు ప్రాంతంలో మావోయిస్టు ప్రాబల్యం ప్రాంతం కావడంతో తెలంగాణ ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలకు చెందిన్ గ్రేహౌండ్స్ దళాలు రెండు రోజులుగా ఆ ప్రాంతంలో కూంబింగ్ చేస్తుండ్గా శుక్రవారం ఉదయం భద్రతా బలగాలకు మావోయిస్టులు తారసపడ్డారు. ఇరువర్గాలు ఒకరిపై ఒకరు కాల్పులు జరుపుకున్నారు. ఈ ఘటనలో 12 మంది మావోయిస్టులు ఎన్‌కౌంటర్‌లో చనిపోగా.. మరికొందరు పరారయ్యారు. మిగిలిన వారి కోసం కూంబింగ్ దళాలు సమీప గ్రామాల్లో గాలింపు చేపట్టాయి. జయశంకర్ భూపాలపల్లి ఎస్పీ, ఓఎస్డీ సంఘటనా ప్రాంతానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. సంఘటనా స్థలానికి పెద్దయెత్తున భద్రతా బలగాలు చేరుకుంటున్నాయి. వెంకటాపురం ప్రాంతంలో మావోయిస్టుల ప్రాబల్యం ఎక్కువ కావడంతో కూంబింగ్ విస్తృతం చేశారు. ఇటీవల నిర్వహించిన తనిఖీల్లో భారీస్థాయిలో మందుపాతరలు బయటపడ్డాయి.

## విభజన గాయాలు మానలేదు

ఆయన మాట్లాడుతూ.. ప్రత్యేక హోదా రాదని, వద్దని ఎప్పుడూ చెప్పలేదన్నారు. ప్రత్యేక హోదాకు సమానంగా ప్రయోజనాలు కల్పిస్తామని హామీ ఇచ్చినందునే ప్యాకేజీకి ఒప్పుకున్నట్లు తెలిపారు. ఇతర రాష్ట్రాలకు కూడా ప్రత్యేక హోదా ఉండదని చెప్పి.. ఇప్పుడు కొనసాగించడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఇతర రాష్ట్రాలకు ప్రత్యేక హోదా ఇస్తున్నందును ఆంధ్రప్రదేశ్‌కు అదే పేరుతో ఇవ్వాలని డిమాండ్ చేశారు. భాజపా రాయలసీమ డిక్లరేషన్‌పై చంద్రబాబు మండిపడ్డారు. వైకాపాకు విశ్వసనీయత లేదు.. నాటకాలు ఆడుతోందని ప్రజల్లోకి వెళ్లిందన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం తెదేపా చిత్తశుద్ధితో పోరాడుతోందన్న అభిప్రాయం ప్రజల్లో ఉందని చంద్రబాబు అన్నారు. మంచి నాయకుడిని కేంద్రం నిర్లక్ష్యం చేస్తోందన్న అభిప్రాయం ప్రజల్లో ఉందని చిత్తూరు ఎంపీ ఈ సమావేశంలో అభిప్రాయపడ్డారు. కేంద్రం ఇంకా ఏదో చేస్తుందని అనుకోవడం భ్రమేనని, మనపై ప్రజల్లో దురభిప్రాయం రాకుండా చూసుకోవాలని అనంతపురం ఎంపీ జేసీ దివాకర్‌రెడ్డి అన్నట్లు సమాచారం. ఈ సమావేశం జరుగుతుండగానే దివాకర్‌రెడ్డి బయటకు వస్తూ మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు తెదేపా ఎంపీలందరూ పార్లమెంటులో నిరసన కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

## విభజన హామీలపై అవసరమైతే కోర్టుకెళ్తాం

మేం దానికి అంగీకరించాం. ఇప్పటివరకు ఏమీ ఇవ్వలేదు కాబట్టే ఇప్పుడు ప్రత్యేక హోదా డిమాండ్ చేస్తున్నాం. ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తాం. అన్ని రాజకీయ పార్టీలకు లేఖలు రాయాలని నిర్ణయించాం. దీన్ని జాతీయ స్థాయికి తీసుకెళ్తాం. అందుకే ప్రతి పార్టీ అధ్యక్షుడితో పాటు ఫ్లోర్ లీడర్లు, ఎంపీలకు లేఖరాస్తాం. ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించి ఏమీ ఇవ్వలేదు కాబట్టే ప్రత్యేక హోదాను డిమాండ్ చేస్తున్నాం. హోదా కింద ఇతర రాష్ట్రాలకు ఇస్తున్న వాటినీ మాకూ ఇవ్వండి అని అడుగుతున్నాం. అవసరమైతే హామీలపై కోర్టుకు వెళ్తాం. ఇప్పటివరకు ఎంపీలను సస్పెండ్ చేయలేదు. చేస్తే అప్పుడు పెద్ద హిస్టరీ అయిపోతుంది. జైట్లీ ఎలాంటి ఫార్ములా ఇవ్వలేదు. మనల్ని ఇవ్వాలని అడుగుతున్నారు. అని అన్నారు.

## హామీలు అమలు చేసేవరకూ పోరాటం

వాగ్దానాలు, పునర్విభజన బిల్లులో అంశాలను నెరవేర్చేందుకు ఎలాంటి నిధులూ ఇవ్వలేదు. అందుకే ఏపీకి ప్రత్యేక హోదా అడుగుతున్నాం. 2014 నుంచి కూడా చట్టసభలో ప్రత్యేక హోదా నినాదంతో ముందుకెళ్లాం. ఏపీకి హోదా కాకుండా ప్రత్యేక సాయం చేస్తామన్నారు. దానికి సంబంధించిన విధానం ఈ రోజు వరకు ప్రకటించలేదు. తెలుగు ప్రజల ఆవేదనలో భాగంగా అన్ని అంశాలను అమలు చేయాలనేది మా పార్టీ ఎంపీలు, ప్రభుత్వ డిమాండ్. మేమంతా దీనిపై పోరాడాలని నిర్ణయం తీసుకున్నాం. ఈ నెల 5న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఆలోగా ఏ రకమైన విధివిధానాలు, సాయం వచ్చే అవకాశం కనబడటంలేదు. 5న మరోసారి పార్లమెంట్‌ను స్తంభింపజేయడమే కాకుండా సభలో కేంద్రాన్ని నిలదీయాలని నిర్ణయించాం. కార్యాచరణ ప్రణాళిక పెట్టుకుంటాం. సీఎం సలహాలు, సూచనలతో సభలో గట్టిగా నినాదాలు, నిరసనలు చేపడతాం అని ఎంపీ తోట నరసింహం అన్నారు.

## ప్రజా వాణిని వినిపిస్తాం

ఉద్యమంలో అన్ని పార్టీలు భాగస్వాములు కావాలని మేం కోరుకుంటున్నాం. ఏపీ విభజన చట్టానికి సంబంధించిన 19 అంశాలు స్పష్టంగా ఫలానా సమయంలోగా ఈ కార్యక్రమాలు చేస్తామని కేంద్రం చెప్పాల్సిన అవసరం ఉంది.

ప్రతిపక్ష పార్టీలు కేవలం హోదా ఒక్కటే తీసుకుంటున్నాయి. హోదా ముఖ్యమే. దాంతో పాటు రైల్వేజోన్, ద్రవ్యలోటు, పోలవరం, అమరావతి నిర్మాణం తదితర డిమాండ్లన్నీ నెరవేర్చేలా బాధ్యతతో మేం ముందుకెళ్తున్నాం. ఈ సమావేశాలు వాడీవేడిగా జరిగే అవకాశం ఉంది. బ్యాంకుల్లో సొమ్ము ఎగవేత, తదితర అనేక జాతీయ స్థాయి సమస్యలు ఉన్నాయి. రోజూ మేం యాక్టివ్‌గా ఉండి ప్రజల మనోభావాలకు అనుగుణంగా హక్కుల సాధనకు పనిచేస్తామని హామీ ఇస్తున్నాం. అందరి సహకారం కోరుతున్నాం. ఏపీకి న్యాయం జరగాలంటే పార్లమెంట్‌లో ఉన్న ప్రతి పార్టీ మద్దతు తెలిపి కేంద్రంపై పోరాటానికి కలిసికట్టుగా రావాలి.

## ఏపీకి చేసినంత సాయం ఏ రాష్ట్రానికీ చేయలేదు!

ఇచ్చిన నివేదికలోని అంశాలపై రాష్ట్రంతో చర్చలు జరుపుతున్నామని వివరించారు. విశాఖ రైల్వే జోన్‌పై త్వరలోనే రాజకీయపరమైన నిర్ణయం వస్తుందన్నారు. రెవెన్యూ లోటు భర్తీకి కేంద్రం కట్టుబడి ఉందని, ప్రత్యేక హోదా వల్ల వచ్చే ప్రయోజనాల కన్నా ప్యాకేజీ ద్వారా ఎక్కువ నిధులు అందించే విషయంలోనూ ఏ మాత్రం వెనుకడుగు లేదని చెప్పారు. తాము మిత్రధర్మం కొనసాగాలనే కోరుకుంటున్నామని, ఘర్షణపూరిత వాతావరణం, ఆరోపణలు, అనుమానాలకు తావివ్వని రీతిలో సమగ్రాభివృద్ధిని అభిలషిస్తున్నామని హరిబాబు తెలిపారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు వాస్తవాలను తెలుసుకుని భాజపాపై విపక్షాలు ప్రజల్లోకి తీసుకెళ్తోన్న విమర్శలకు దీటుగా జవాబు ఇవ్వాలని కోరారు.

## పార్లమెంట్ సమావేశాలపై సీఎం కేసీఆర్ సమావేశం

కానున్నారని నిజామాబాద్ ఎంపీ కవిత తెలిపారు. విభజన హామీలను అమలు చేయాలని పార్లమెంట్ సమావేశాల్లో డిమాండ్ చేయనున్నట్లు తెలిపారు. హైకోర్టు విభజన త్వరలోనే జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జీఎస్టీ వల్ల రాష్ట్ర ఆదాయానికి ఏర్పడ్డ లోటును కేంద్రమే పూరించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయం విషయంలో కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ఆశాజనకంగా లేదని చెప్పారు. రైతులను యూనిట్‌గా తీసుకుని బీమా ప్రకటించాలని కవిత డిమాండ్ చేశారు. రైతు ఆదాయం పెంచుతామని కేంద్రం చెప్పినప్పటికీ సరైన ప్రణాళిక లేదని విమర్శించారు. పార్లమెంట్‌లో పద్దులపై జరిగే చర్చలో తెలంగాణ అంశాలను ప్రస్తావిస్తామన్నారు. ప్రధాని మోదీని కించపర్చే ఉద్దేశంతో సీఎం మాట్లాడలేదని... ఆయన వ్యాఖ్యల్లో పొరపాటు దొర్లిందని కవిత చెప్పారు. ప్రధానిని అవమానపర్చే సంకుచిత ధోరణి కేసీఆర్‌కు లేదన్న ఆమె... భాజపా దీనిపై రాద్ధాంతం చేయడం సరికాదన్నారు.

## ప్రభుత్వ బాలుర గృహానికి సాహిత్యపుస్తకాల వితరణ



విశాఖపట్నం : ప్రభుత్వ బాలుర వసతి గృహం దీన్‌దయాల్‌పురం,ఆరిలోవలో గ్రంధాలయానికి సుమారు వంద సాహిత్య పుస్తకాలను జాతీయ యవజన అవార్డు గ్రహీత, ధరణి సంస్థ కార్యదర్శి బి. హరి కార్యాలయంలో అందజేసారు. విద్యార్ధులు చిన్నతనం నుంచీ సాహిత్యం, కథలు, కవితల అధ్యయనం చేయాలని తద్వారా మానసిక ఒత్తిడి నుంచి ఉపశమనం పొందవచ్చుని అదేవిధంగా సృజనాత్మకత పెరుగుతుందని ఆయన ఈ సందర్భంగా అన్నారు.

ఈ సందర్భంగా విద్యార్ధులకు పలు అంశాలపై పోటీలు నిర్వహించి బహుమతులు అందజేసారు.

కార్యక్రమంలో బాలుర వసతి గృహం సూపరింటెండెంట్ కె.వీరయ్య, సాతి చైల్డ్‌లైన్ ప్రతినిధులు జాన్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన ఆర్ఈసిఎస్ 9వ వార్షికోత్సవ వేడుకలు





అనకాపల్లి : కశింకోటలో రాజీవ్ గాంధీ ఆర్ఈసిఎస్ పాలిటెక్నిక్ కళాశాలను మరింత ప్రగతి పదంలో నడిపించేందుకు తన వంతు కృషి చేస్తానని, ఆర్‌సిఎస్ చైర్మన్ మలసాల రమణారావు అన్నారు. గురువారం రాత్రి ఆర్ఈసిఎస్ ప్రధాన కార్యాలయంలో పాలిటెక్నిక్ కళాశాల 9వ వార్షికోత్సవం కార్యక్రమం విద్యార్దిని, విద్యుర్ధులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ఆర్ఈసిఎస్ సంస్థకు ఎంతో పేరుందని, గ్రామీణ ప్రాంతంలో వినియోగదారుల పిల్లలు విద్యలో మరింత అభివృద్ధి చెందాలని, ఉద్దేశ్యంతో పాలిటెక్నిక్ కళాశాలను నిర్మించడం జరిగిందని, సంస్థ ఏమాత్రము లాభాపేక్షను ఆసించకుండా, పాలిటెక్నిక్ కళాశాలను నడిపిస్తు న్నామని ఆయన అన్నారు. కళాశాలలో చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు సంస్థకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. ఇప్పటికే విద్యార్థులు ఎన్నో ఉత్తమ ఫలితాలు సాధించారని, సాంకేతిక విద్యారంగంలో గ్రామీణ ప్రాంత విద్యార్థిని విద్యార్థులు మరింతగా రాణించాలని, ఆయన అన్నారు. అలాగే కాలేజీకి కావలసిన మౌళిక సదుపాయాలు ఏర్పాటుకు కార్యచరణ ప్రణాళికను ఏర్పాటు చేసామన్నారు. ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ, కాలేజీ ప్రగతిని మరింత ముందుకు తీసుకువెళ్లాని ఉత్సాహంతో ఉన్నారని, క్యాంపస్ ఎంట్రీలో కూడా, విద్యార్థిని, విద్యార్థులు ఎంపిక కావడం ఆయన అభినందనలు వ్యక్తం చేసారు. పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ బి. ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థిని, విద్యార్థులు సాంకేతిక రంగాల్లో మరింత పట్టు సాదించే విదంగా కషించి చదువుకోవాలని ఆయన అన్నారు. విద్యార్థులు కన్నా, విద్యార్థిని అన్నిరంగాలలో ముందంజులో ఉన్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక కార్యమ్రాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రిన్సిపల్ శివరాం, మండల వైస్ ప్రెసిడెంట్ చిరికి సన్యాశినాయుడు, సిబ్బంది విద్యార్ధులు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# దశాబ్దాల కల సాకారం చేశాం

- సత్యదేవుని కరుణ కలిగింది .. 7 కోట్లతో రహదారి పనులు
- అంగరంగ వైభవంగా శంకుస్థాపన మహోత్సవం
- పాల్గొన్న మంత్రి గంటా, కలెక్టర్ ప్రవీణ్ కుమార్, కమిషనర్ హరినారాయణన్ ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, బండారు సత్యనారాయణ



విశాఖ సిటీః ఇసుక కొండ సత్యదేవుని భక్తుల దశాబ్దాల కల సాకారం చేశామని విశాక దక్షిణ నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. రూ. 7 కోట్ల వ్యయంతో పూర్ణామార్కెట్ నుంచి సత్య దేవుని ఆలయానికి గల రహదారిని నిర్మిస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం శంఖుస్థాపన మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. తొలుత పూర్ణామార్కెట్ దుర్గాలమ్మ దేవస్థానంలో వేంచేసియున్న శ్రీ దుర్గాలమ్మను దర్శించుకుని, వేలాది కలశాలతో ముత్తయిదువలు వెంట రాగా, భాజాభజంత్రీలు, డోలు, సన్నాయి మంగళ వాయిద్యాలు, సాము గరిడీలు, తప్పెటగుళ్లు, మేళతాళాలతో గంగిరెద్దులు, డూడూ బసవన్నల నాట్యాలతో ఉత్సవాన్ని మహా సంబరంగా నిర్వహించారు. ఈ ఉత్సవానికి నగర ప్రజలే కాకుండా , చుట్టుపక్కల గ్రామాల నుండి విశేష సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. సత్యదేవునికి భక్తి శ్రద్ధలతో పూజలొనరించారు. శుక్రవారం హోలీ, పౌర్ణమి మహా పర్వదినం కావడంతో స్వామి వారికి భక్తి శ్రద్ధలతో దీపారాధనలు, జల, క్షీరాభిషేకాలు గావించారు. పూర్ణా మార్కెట్ నుంచి సత్యదేవుని ఆలయం వరకు భక్తజనం పోటెత్తారు. దేవస్థానానికి రహదారి నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని ఎమ్మెల్యే వాసుపల్లి తెలిపారు. కొండంతా ఇసుక మయం కావడంతో రహదారి, రక్షణ గోడ పనులు కొంత కష్టతరమే అయినప్పటికీ భక్తుల సమస్యలు గమనించి వారికి స్వామి వారి దర్శన సౌకర్యార్థం త్వరిత గతిన పూర్తి చేయడం జరుగుతుందన్నారు. దీని నిర్మాణానికి సుమారు 7 కోట్ల రూపాయలు ఖర్చు కానుండడంతో ప్రతిపాదనలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లగా వారు సానుకూలంగా స్పందించారని, దీనితో భక్తుల కష్టాలు తీరి కలలు సాకారమయ్యే రోజు ఎంతో దూరంలో లేదని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ పేర్కొన్నారు. ఈ మహోత్సవ కార్యక్రమంలో మంత్రి గంటా శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, బండారు సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్, జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా హోలి పండుగ

యలమంచిలి రూరల్ : యలమంచిలి మున్సిపాలిటీతో పాటు చుక్కల పక్కల గ్రామాల్లో హోలి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్నేహితులు, పలువురు కుటుంబీలు హోలి రంగులు పోసుకొని సంతోషంగా గడిపారు. చిన్న పెద్ద తేడా లేకుండా హోలి వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి.

## నేటి నుంచి నూకాంబిక ఆలయ వార్షికోత్సవాలు

రావికమతం : కొత్తకోటలో శ్రీనూకాంబిక అమ్మవారి ఆలయ నాలుగో వార్షికోత్సవాలు ఈ నెల 3, 4 తేదీల్లో నిర్వహిస్తున్నారు. ఉత్సవ కమిటీ ఇందుకు అన్ని ఏర్పాట్లు చేసింది. 3న విఘ్నేశ్వర పూజ, పూన్యాహవచనములు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. 4న రుద్రహోమం, గ్రామ అరిష్ట నివారణ హోమం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఘటాల ఊరేగింపు, భారీ అన్నసమాధాన ఉంటుందని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

## నేడు విద్యుత్ వినియోగదారుల సదస్సు

రోలుగుంట : విద్యుత్ వినియోగదారుల అవగాహన సదస్సును స్థానిక ఉప కేంద్రం వద్ద శనివారం నిర్వహించనున్నట్లు ఏఈ నాగేశ్వరరావు తెలిపారు. ఈ సదస్సుకు ఎమ్మెల్యే రాజు, ఎంపిపి, జెడ్పిటీసీ సభ్యులతో పాటు తహసీల్దార్ అప్పలనాయుడు, ఎంపిడిఒ శచీదేవి, మండల వ్యవసాయాధికారి విజేత తదితరులు హారవుతారన్నారు.

## ఎన్టీఆర్ గృహాలకు శంకుస్థాపన

కొయ్యూరు : కొయ్యూరు కినపర్తి పంచాయతీలో ఎన్టీఆర్ గృహాల నిర్మాణాలకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. గాదిగుమ్మి, వల్సంపేట, ములగలమెట్ట గ్రామాల్లో 200 మీటర్ల రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డు చైర్మన్ దుశ్చరి చిట్టిబాబు మాట్లాడుతూ టీడీపీ హయాంలోనే పేదలకు పక్కా ఇళ్లు సాధ్యమౌతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పొట్టిన చిన్నమ్మలు, ఎంపిటిసిలు అచ్చియ్యమ్మ, ఏఇ బాబ్జి, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు ఎల్.భీమరాజు పాల్గొన్నారు.

# ప్రత్యేక హోదా సాధించి తీరుతాం

- బీజేపీ, టీడీపీలు కపట నాటకాన్ని కట్టిపెట్టాలి
- పీసీసీ ప్రధాన కార్యదర్శి ద్రోణంరాజు శ్రీనివాసరావు



విశాఖపట్నం: రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధించి తీరుతామని పీసీసీ ప్రధాన కార్యదర్శి ద్రోణంరాజు శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు రఘువీరారెడ్డి ఆదేశాల మేరకు నగర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మద్దిలపాలెం కూడలి జాతీయ రహదారి దిగ్బంధం జరిగింది. ఈ సందర్భంగా ద్రోణంరాజు మాట్లాడుతూ మొదటి నుంచి రాష్ట్రానికి ప్రత్యేక హోదా కోసం పోరాటం చేసింది ఒక్క కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అధికార పార్టీ, బీజేపీ మిత్రపక్షం టీడీపీ మొసలి కన్నీరు కారుస్తుందని ఎద్దేవా చేశారు. రాష్ట్రానికి హోదా ఇచ్చేవరకు కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని, రాష్ట్ర ప్రజలకు న్యాయం చేస్తుందని అన్నారు.

నగర కాంగ్రెస్ అధ్యక్షులు బెహరా భాస్కరరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నాయని వీరు కపట నాటకాలకు తెరపడే రోజు రానున్నదని అన్నారు. మొదటి నుంచి హోదా కోసం పోరాడేది ఒక్క కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో రాష్ట్రానికి ప్రత్యేక హోదా వస్తుందని చెప్పారు.

కార్యక్రమంలో నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పేడాడ రమణికుమారి, వుడా మాజీ చైర్మన్ పీఎస్ఎన్ రాజు, కాంగ్రెస్ నాయకులు జగ్గుపల్లి అప్పలరాజు, గాజువాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉరుకూటి అప్పలనాయడు, లింగం శ్రీనివాస్, ఎర్రంశెట్టి శ్రీనివాస్, సునంద, కర్రి రామారెడ్డి, డీఈవీ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# నేటినుండి మీటర్ రీడర్ల నిరవధిక సమ్మె




విశాఖపట్నం : సమానపనికి సమానవేతనం, పీస్‌రేటు రద్దుచేసి నెలవారీ జీతాలు చెల్లింపు, థర్డ్‌పార్టీ సిస్టంను రద్దుచేసి డిపార్టుమెంట్ నేరుగా జీతాలు చెల్లింపు, ఉద్యోగ భద్రత, ప్రమాదంలో మరణించినవారి కుటుంబాలకు 20లక్షల నష్టపరిహారం చెల్లింపుతోబాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం వంటి న్యాయమైన డిమాండ్లపైన రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యుత్ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులు ఫిబ్రవరి 20నుండి నిరవధిక సమ్మెలో ఉన్నట్లు ఏపీఈపీడీసీఎల్ మీటర్స్ రీడర్స్ యూనియన్ కార్యదర్శి సత్యనారాయణ పేర్కొన్నారు. 11 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు. సమ్మె డిమాండ్లలో మీటర్‌రీడర్ల డిమాండ్లు కూడా ఉన్నాయి. కావున ఎపిఇపిడిసిఎల్ పరిధిలోని 5జిల్లాల మీటర్‌రీడర్లు తేది 03-03-2018 నుండి ప్రారంభమయ్యే తమ మెషీన్లలోకి సర్వీసుల వివరాల లోడింగ్‌ను బహిష్కరించడం ద్వారా నిరవధిక సమ్మెలోకి వెళ్తున్నారని కాబట్టి సమస్యలు సానుకూలంగా పరిష్కారమయ్యే వరకూ, మీటర్‌రీడర్లు కూడా స్పాట్ బిల్లింగ్ వర్క్‌కు వెళ్ళకుండా సమ్మెలో ఉండాలని పేర్కొన్నారు. యాజమాన్యం నిర్ణయించిన పీస్‌రేట్‌ను కూడా కాంట్రాక్టర్లు చెల్లించకుండా దోచుకుంటున్నారని విమర్శించారు. ప్రభుత్వ మొండి వైఖరి కారణంగా అనివార్య పరిస్థితుల్లో మీటర్‌రీడర్లు సమ్మెలోకి వెళ్తున్నందున విద్యుత్ వినియోగదారులంతా సహృదయంతో అర్థం చేసుకుని సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నామని యూనియన్ గౌరవాధ్యక్షులు జి.ఎస్.రాజేశ్వరరావు తెలిపారు.

## ప్రత్యేక హోదాకై సీపీఎం డిమాండ్




అనంతగిరి : సీపీఎం ఆధ్వర్యంలో ప్రత్యేక హోదా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రిలే నిరాహార దీక్షలు చేప ట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు దాసరి గంగరాజు మాట్లాడుతూ బిజెపి, టిడిపి రెండు పార్టీలు కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అన్యాయం చేశాయని ఆయన విమర్శించారు. విభజన హామీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కె మొసియ నాగులు కొండలరావు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక హోదా కోరుతూ ధర్నా



నర్సీపట్నంః శుక్రవారం నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయం వద్ద సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ మాట్లాడుతూ మసి పూసి మారేడు కాయ మాదిరిగా ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇస్తామని హామీ ఇచ్చిన కేంద్రం ప్రత్యేక ప్యాకేజిని ప్రకటిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రజలను మోసం చేసిందన్నారు. మోదీ, చంద్రబాబునాయుడు సఖ్యత చూసి ఆంధ్రప్రదేశ్‌కు ఏదో వెలగబెడతారని ఆశించిన ప్రజలకు చేదు అనుభవమే ఎదురైందన్నారు. ప్రత్యేక హోదా వల్ల ఎంతో ఉపయోగం ఉంటుందన్నారు. కావున వెంటనే కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక హోదా కల్పించాలన్నారు. విభజన చట్టంలో ఉన్న హామీలన్ని నెరవేర్చాలన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యదర్శి ఆర్.అప్పలనాయుడు, సిపిఐ రూరల్ కార్యదర్శి ఎన్.శ్రీరామ్మూర్తి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గురుబాబు, సిపిఐ పట్టణ కార్యదర్శి పెద్దల పెదబుజ్జి, సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాధం, సిపిఎం డివిజన్ నాయకులు డి.సత్తిబాబు, ఎల్.గౌరి, ఎస్.రమణ పాల్గొన్నారు.

## గీతం ఎన్ఎస్ఎస్ విభాగానికి రాష్ట్ర స్థాయి అవార్డులు



సాగర్‌నగర్ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్, ఫార్మశీ, మెడికల్, ఆర్కిటెక్చర్, మేనేజ్‌మెంట్, లా విద్యార్థులు వలంటీర్లుగా వ్యవహరిస్తున్న జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) కు రాష్ట్ర స్థాయి అవార్డులను ప్రకటించారు. ఇటీవల తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో జరిగిన రాష్ట్ర స్థాయి ఎన్ఎస్ఎస్ యువజనోత్సవంలో భాగంగా గీతం విద్యార్థులకు ఈ అవార్డులను అందించారు. గీతం చేపడుతున్న సేవా కార్యక్రమాలపై వీడియో చిత్ర ప్రదర్శనను రూపొందించిన ఇంజనీరింగ్ విద్యార్థి జి.నవీన్ ప్రథమ బహుమతి అందుకోగా శాస్త్రీయ నృత్య ప్రదర్శనలో మరో ఇంజనీరింగ్ విద్యార్థిని శ్రావణి తృతీయ స్థానంలో నిలిచి బహుమతి అందుకున్నారు. గీతం ఎన్ఎస్ఎస్ ద్వారా చేపడుతున్న వినూత్న కార్యక్రమాలకు ప్రశంసా పూర్వక అవార్డును అందజేశారు. గీతం ప్రోగ్రామ్ ఆఫీసర్ కె.ఎమ్.చిట్టి, ఎన్ఎస్ఎస్ ప్రాంతీయ కో-ఆర్డినేటర్ గోకుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు. కాగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను శుక్రవారం జరిగిన కార్యక్రమంలో వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు, ప్రొ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎమ్.పోతరాజు, ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ జి.వి.స్వామి అభినందించారు.

### విభజనహామీలు అమలు చేయకపోతే
# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చరమగీతం

- హామీల అమలు చేసి తీరాల్సిందే
- ధృతరాష్ట్ర పాలనకు చరమ గీతం పాడక తప్పదు
- సీపీఐ(ఎం) నిరాహార దీక్షల్లో పిలుపు




విశాఖపట్నం : ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేకహోదా, విశాఖ కేంద్రంగా రైల్వేజోన్, విభజన హామీలు అమలుకై సిపిఐ(ఎం), సిపిఐ జగదాంబ జోన్ కమిటీల ఆధ్వర్యంలో శుక్రవారం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద నిరాహారదీక్ష జరిగింది. ముందుగా నగర కార్యదర్శి బి.జగన్, సిపిఐ నగర సహాయ కార్యదర్శి జె.డి.నాయుడు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టే చివరి బడ్జెట్‌లో కూడా రాష్ట్రానికి తగిన కేటాయింపులు, హోదా, రైల్వేజోన్ ప్రకటన ఏమీ లేకపోవడంతో రాష్ట్ర ప్రజలు తీవ్ర అగ్రహావేశాలతో ఉన్నారన్నారు. అధికారంలోకి వచ్చి నాలుగేళ్లయినా విభజన హామీలు అమలు చేయకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. హోదా సాధనకై పోరాడుతున్న వామపక్ష పార్టీలకు ప్రభుత్వం సహకరించకుండా అక్రమంగా అరెస్టులు చేసి కేసులు బనాయించడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా విభజన హామీలు అమలు చేయకపోతే ధృతరాష్ట్ర ప్రభుత్వ పాలనకు చరమగీతం పాడకతప్పదన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం జగదాంబ జోన్ కార్యదర్శి ఎం.సుబ్బారావు, జోన్ కమిటీ సభ్యులు వై.రాజు, వరలక్ష్మి, మణి, నూకరాజు, అన్నపూర్ణ, సన్యాసిరావు, సిపిఐ నాయకులు ప్రశాంత్ పాల్గొన్నారు.

# బోయలను ఎస్టీలో చేర్చవద్దు

మార్చి 4న బంద్‌కు నిర్ణయం .. గిరిజన సంఘం నాయకుడు గంగరాజు





అనంతగిరి : శుక్రవారం గిరిజన యూనివర్సిటీ మరియు బోయలను ఎస్టీలో చేర్చవద్దని డిమాండ్‌తో గిరిజన జెఎసి ఆధ్వర్యంలో మార్చి 4 న ఏజెన్సీ బంద్ జయప్రదం చేయాలని గోడ పత్రిక విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నాగులు మాటాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం బోయలను ఎస్టీలో చేర్చాలని, అసెంబ్లీ తీర్మానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మార్చి 4న ఏజెన్సీ బంద్‌లో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు గంగరాజు కొండలరావు, మొసియ పాల్గొన్నారు.

## శంకుస్థాపనకు లబ్ధిదారులను తరలించాలి



నర్సీపట్నం : నర్సీపట్నంలో ఈ నెల 4వ తేదీన ఎన్టీఆర్ గృహాలకు శంకుస్థాపనకు అర్హులైన లబ్ధిదారులను తరలించాలని మున్సిపల్ వైస్ చైర్మన్ చింత కాయల సన్యాసిపాత్రుడు అన్నారు. శుక్రవారం నర్సీపట్నం మున్సిపల్ కార్యాలయంలో టీడీపీ కౌన్సిలర్లు, కార్యకర్తలు, నాయ కులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ వార్డు నుంచి ఎన్టీఆర్ గృహా లబ్ధిదారులను తప్పనిసరిగా తీసుకురావాల్సిన బాధ్యత ఎంతైనాఉందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కౌన్సిలర్లు, నాయకుల, కార్యకర్తలు పాల్గొన్నారు.



విభజన హామీలు అమలు కోసం నిర్వహిస్తున్న కొవ్వొత్తుల నిరసన కార్యక్రమం కు సిపిఐ పార్టీ మద్దతును కోరుతున్న కొణతలరామకృష్ణ . సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి సత్యనారాయణ మూర్తి తదితరులు చిత్రంలో వున్నారు...

# నేడు నూకాలమ్మ వారి చాటింపు

భీమునిపట్నం : భీమిలి గ్రామదేవత నూకాలమ్మ వారి చాటింపు కార్యక్రమం శని వారం అనగా ఈ రోజు అర్ధరాత్రి 12 గంటలకు అమ్మ వారి గరగను తంగేటి పూలతో అలం కరిస్తారు. అమ్మవారి ఆలయం నుండి మొదలుకొని సంబరం భీమిలి పుర వీదుల్లో ఊరేగిస్తూ చిన్న బజార్ సెంటర్ మీదుగా స్థానికి మార్కెట్ వద్ద వున్న అమ్మవారి చదును పట్టుకు తెల్లవారి తీసు కొని వస్తామని. వంశపారంపర్య ఆలయ పూజారి చౌదరి సత్యారావు కుమారులు చౌదరి సత్య రాజ్, చౌదరి వెంకటేష్‌లు తెలిపారు. ఇందు లో ఎండోమెంట్ అధికారులు, నూకాలమ్మ ట్రస్ట్ బోర్డు సభ్యులు, అలయ నిర్మాన్ కమిటీ సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు, అమ్మవారి భక్తులు అధిక సంఖ్యలో ఈ చాటింపు కార్యక్రమంలో పాల్గొంటారు.

# విజయభాను

## సంపాదకీయం

### శాంతి నెలకొనేనా!

తాలిబన్‌తో సాగే శాంతి ప్రక్రియలో, ఆ తర్వాత అభివృద్ధిలో ఆఫ్ఘనిస్థాన్ ప్రభుత్వానికి బాసటగా ఉంటామని భారత విదేశాంగ కార్యదర్శి విజయ్ గోఖలే హామీ ఇచ్చారు. కాబూల్ శాంతి ప్రక్రియ మొదటి విడత చర్చలు ఏడాది కిందట జరిగాయి. తాజా కాబూల్ చర్చలకు 23 దేశాలు హాజరయ్యాయి. ఐక్యరాజ్యసమితి, యూరోపియన్ యూనియన్, నాటో ప్రతినిధులు కూడా హాజరయ్యారు. గతంతో పోలిస్తే అంతర్జాతీయ సమాజంలో తాలిబన్‌ను రాజ్యాంగ పరిధిలోకి తేవాలనే దృక్పథం బలపడుతున్నది. కానీ తాలిబన్ వంటి కరడుగట్టిన సంస్థతో వ్యవహరించడానికి చాలా సహనం అవసరం. దశాబ్దన్నరకు పైగా భీకర యుద్ధం సాగుతున్న ఆఫ్ఘనిస్థాన్‌లో శాంతిని నెలకొల్పేందుకు ప్రయత్నాలు జోరందుకోవడం తాజా పరిణామం. కాబూల్ ప్రాసెస్ పేరిట సాగుతున్న రెండవ విడత చర్చల సందర్భంగా తాలిబన్‌తో చర్చలకు సిద్ధమని ఆఫ్ఘనిస్థాన్ అధ్యక్షుడు అష్రాఫ్ ఘనీ ప్రకటించారు. చర్చలకు షరతులేవీ విధించ దలుచుకోలేదని ఘనీ అన్నారు. తాలిబన్లతో చర్చలు జరుపాలన్న ప్రతిపాదనకు భారత్ కూడా మద్దతివ్వడం విశేషం. శాంతి ప్రతిపాదన ప్రకారం- తాలిబన్ ఆయుధ సన్యాసం చేయవలసి ఉంటుంది. ఆఫ్ఘనిస్థాన్ ప్రభుత్వాన్ని గుర్తిస్తామని ప్రకటించాల్సి ఉంటుంది. దేశ రాజ్యాంగాన్ని కూడా ఆమోదించాలె. ఇందుకు ప్రతిగా ప్రభుత్వం తాలిబన్‌ను రాజకీయపక్షంగా గుర్తిస్తుంది. తాలిబన్ నాయకులపై ఉగ్రవాద ముద్ర తొలిగిపోతుంది. ఎన్నిల్లో పోటీ చేయవచ్చు. ఇరుపక్షాలు చర్చలకు అంగీకరిస్తే కాల్పుల విరమణ అమల్లోకి రావడంతో, శాంతి ప్రక్రియ విధానాలు ఖరారు చేసుకోవడం కష్టమేమీ కాదు. కానీ తాలిబన్‌ను చర్చలకు దింపడం అంత సులభం కాదు. తాజా ప్రతిపాదనకు కూడా తాలిబన్ల నుంచి అనుకూల సంకేతం రాలేదు. అట్లా అని చర్చలకు సిద్ధంగా లేరని కూడా భావించలేం. తాలిబ న్లు ఆఫ్ఘనిస్థాన్ ప్రభుత్వాన్ని అమెరికా మద్దతుతో కొనసాగుతున్న కీలుబొమ్మల ముఠాగానే భావిస్తున్నారు. తాము ఆఫ్ఘనిస్థాన్ ప్రభుత్వాన్ని గుర్తించడం లేదనీ, అమెరికాతోనే చర్చలు జరుపుతామని తాలిబన్ ప్రకటించింది. ఖతర్‌లో ఉన్న తమ కార్యాలయం ద్వారా అమెరికాతో చర్చలకు సిద్ధంగా ఉన్నట్టు తెలుస్తున్నది. తమ దేశాన్ని అమెరికా సేనలు ఆక్రమించడమే సమస్య కనుక, ఆ దేశంతో చర్చలు జరిపితేనే ఫలితం ఉంటుందని తాలిబన్ స్పష్టం చేసింది. దీన్నిబట్టి శాంతి ప్రక్రియ అంత సులభంగా ముందుకుపోదని అర్థమవుతున్నది. ఈ క్రమంలో ఆఫ్ఘనిస్థాన్‌లో ఏదోవిధంగా శాంతిని పునరుద్ధరించాలనే అభిప్రాయం బలపడుతున్నది. అమెరికా అభ్యంతరం చెప్పే పరిస్థి తి కూడా లేదు. ఇందుకు క్షేత్రస్థాయి పరిస్థితులే కారణం. అమెరికా తమ సైన్యాన్ని ఉపసంహరించు కుంటున్నట్టు ప్రకటించినప్పటికీ, ఇప్పటికీ తన బలగాలను కొనసాగిస్తున్నది. ఆఫ్ఘనిస్థాన్ ప్రభుత్వ దళాలు ఏ మాత్రం బలంగా లేవు. అమెరికా వైమానిక దాడులు చేస్తుందనే భయం లేకపోతే, తాలిబన్ కాబూల్‌ను ఆక్రమించుకోవడానికి పొంచి ఉన్నది. ప్రభుత్వ అధీనంలో మూడోవంతు భూభాగం కూడా లేదని ఇటీవల బీబీసీ అధ్యయనంలో వెల్లడైంది. గతేడాదితో పోలిస్తే తాలిబన్ ఇంకా బలపడ్డది. క్రమంగా నగర ప్రాంతాలను వశం చేసుకుంటున్నది. 2015లో కాందహార్‌లో జరిపిన దాడుల్లో అనేకమంది సైనికులు మరణించారు. గత జనవరిలో తాలిబన్ కాబూల్‌లో జరిపిన దాడిలో వంద మందికిపైగా మరణించారు. గతేడాదిలోనే ఈ ఘర్షణల్లో మూడున్నర వేల మంది మరణించగా, దాదాపు ఏడువేల మంది గాయపడ్డారు. అమెరికా అనుకూల దేశాలైన సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఐసిస్ ఉగ్రవాదులకు మద్దతు ఇస్తున్నాయనే ఆరోపణ ఉన్నది. ఈ ఐసిస్ తాలిబన్‌కు పోటీగా ఎదుగుతుందనే అభిప్రాయం ఉండేది. కానీ తాలిబన్ బలం ముందు ఐసిస్ ప్రాబల్యం ఏ మా త్రం లేదు. అమెరికా బలగాలు తాలిబన్‌ను సైనికంగా ఓడించే పరిస్థితి లేదు కనుక, ఈ యుద్ధం ఇప్పట్లో ముగింపునకు రాదు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఎన్నికల ప్రచారంలో ఆఫ్ఘనిస్థాన్ నుంచి సైనిక దళాలను ఉపసంహరించుకుంటానని అన్నారు. కానీ ఆయన అధికారం చేపట్టిన తరువాత మాట నిలబెట్టుకోలేదు, ఆఫ్ఘనిస్థాన్ పరిస్థితిలో ఆశాజనక మార్పు లేదు. తాలిబన్ దేశవ్యాప్తంగా బలపడే కొద్దీ ఈ సంస్థ నాయకుల వైఖరిలో మార్పు కనిపిస్తున్నది. ఇటీవల టర్క్‌మెనిస్థాన్, పాకిస్థాన్, భారత్ సహజవాయువు పైప్‌లైన్‌కు తమ ప్రాంతంలో భద్రత కల్పిస్తామని తాలిబన్ తెలిపింది. ఆఫ్ఘన్ ప్రజలకు లబ్ధి చేకూరే మౌలిక వసతులకు తమ మద్దతు ఉంటుందని ప్రకటించింది. దీంతో పలు దేశాలు తమ వ్యాపార సంస్థలను దింపవచ్చునని భావిస్తున్నాయి. ఇప్పటికే మౌలిక వసతుల రంగంలో భారీ పెట్టుబడులు పెట్టిన భారత్ విదేశీ బలగాలను ఉపసంహరించుకున్న తర్వాత, మరింత భారీగా విస్తరణ కార్యక్రమం చేపట్టాలనుకుంటున్నది.

# సీపెక్‌లో పనిచేస్తున్న చైనా ఖైదీలు

ఇస్లామాబాద్: ప్రత్యక్షంగానైనా, పరోక్షంగానైనా పాకిస్థాన్‌కు చైనా అండగా ఉంటోందనే విషయం మరోసారి రుజువైంది. పాక్ భూభాగంలో చైనా అభివృద్ధి ప్రాజెక్టులు చేపడుతున్న విషయం తెలిసిందే. చైనా-పాకిస్థాన్ ఎకనమిక్ కారిడార్(సీపెక్) పేరుతో 60 బిలియన్ డాలర్లతో చేపడుతున్న ఈ ప్రాజెక్టుల్లో చైనా ఖైదీలు పనిచేస్తున్నారట. ఈ విషయాన్ని స్వయంగా పాక్ పార్లమెంట్ సభ్యుడొకరు వెల్లడించారు చైనా జైళ్ల నుంచి కొంతమంది ఖైదీలను తీసుకొచ్చి సీపెక్‌లో రోడ్డు నిర్మాణ పనులు చేయిస్తున్నారని తెలిసింది. అయితే అలాంటి వారు నేరాలు చేసే అవకాశాలున్నాయి. అందువల్ల సీపెక్ వద్ద భద్రతను కట్టుదిట్టం చేయాల్సి ఉంది అని పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ నేత, జాతీయ అసెంబ్లీ సభ్యులు నవాబ్ మహ్మద్ యూసఫ్ తల్పూర్ అన్నారు. ఈ మేరకు పాక్ మీడియా డాన్ వెల్లడించింది. అయితే ఈ విషయంపై తాను పాక్ హోంశాఖను సంప్రదించినప్పటికీ ఎలాంటి ప్రతిఫలం కన్పించలేదని యూసఫ్ తెలిపారు. అభివృద్ధి ప్రాజెక్టుల్లో ఖైదీలను ఉపయోగించుకోవడం సాధారణమే అయినప్పటికీ.. చైనా నుంచి ఖైదీలను పాక్‌కు తీసుకురావడం కాస్త ఆశ్చర్యకరంగా ఉందని యూసఫ్ అన్నారు.

ఒక దేశం నుంచి మరో దేశానికి ఖైదీలను తీసుకురావడం అంటే మామూలు విషయం కాదని.. దీని గురించి ఇరు దేశాల మధ్య రహస్య ఒప్పందం ఏదైనా జరిగి ఉంటుందని యూసఫ్ అభిప్రాయపడ్డారు. కాగా.. దీనిపై ప్రత్యేక సెక్రటరీ(ఇంటీరియర్) రిజ్వాన్ మాలిన్ స్పందించారు. సీపెక్‌లో పనిచేస్తున్న చైనా దేశస్థులకు ప్రత్యేక భద్రత కల్పించినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా.. ఇటీవల దొంగతనం, ఏటీఎం దోపిడి నేరాల కింద చాలా మంది చైనా దేశస్థులను పాక్ పోలీసులు అరెస్టు చేసినట్లు నివేదికలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో చైనా ఖైదీలను పాక్‌కు తీసుకురావడం గమనార్హం.

# తల్లి పిలుపుతో ఉగ్రవాది మనసు కరిగింది




శ్రీనగర్ : అమ్మ అనేది ఓ మాట కాదు, మహా శక్తి కేంద్రమని మరోసారి రుజువైంది. జమ్మూ-కశ్మీరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కశ్మీరులో ఉగ్రవాదంలో చేరిన ఓ యువకుడు తన తల్లి మనోవేదనకు విలువనిచ్చి, తిరిగి ప్రధాన జీవన స్రవంతిలో చేరాడు. డీజీపీ ఎస్ పీ వైద్ శుక్రవారం ఇచ్చిన ఓ ట్వీట్‌లో విలపిస్తున్న తల్లి విజ్ఞప్తికి స్పందించిన మరో యువకుడు లోయలో హింసా మార్గాన్ని వదిలిపెట్టి తిరిగి కుటుంబ జీవనంలోకి వచ్చేశాడు అని పేర్కొన్నారు. ఆ యువకుడితో కుటుంబ సభ్యులందరూ కలవడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, వారికి శుభాకాంక్షలు తెలిపారు.

# పోలీసుల ప్రశ్నల వర్షం... ప్రధాన మంత్రి ఉక్కిరిబిక్కిరి...

జెరూసలెం : ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహును ఆ దేశ పోలీసులు శుక్రవారం ప్రశ్నించారు. దేశంలోని అతి పెద్ద టెలికమ్యూనికేషన్ల కంపెనీ బెజెక్‌కు ప్రమేయం ఉన్న ఓ అవినీతి కేసులో ఆయనను మొదటిసారి ప్రశ్నించారు. ఆయనపై మరో రెండు ముడుపుల కేసులు విచారణలో ఉన్నాయి. దీంతో నాలుగుసార్లు ప్రధాన మంత్రి పదవిని చేపట్టిన నెతన్యాహు రాజకీయ భవితవ్యం అయోమయంలో పడింది. అయితే తానేమీ తప్పు చేయలేదని నెతన్యాహు చెప్తున్నారు.

బెజెక్ టెలికమ్యూనికేషన్స్ ముడుపుల కేసును కేస్ 4000 అని పిలుస్తున్నారు. కమ్యూనికేషన్స్ రెగ్యులేటర్ల నుంచి లబ్ధి పొందిన బెజెక్ తన ఆధీనంలో ఉన్న న్యూస్ వెబ్‌సైట్ల ద్వారా బెంజమిన్ నెత్యాహుకు, ఆయన సతీమణి సారాకు అనుకూలంగా, విపరీతమైన ప్రచారం కల్పించిందని పోలీసులు ఆరోపిస్తున్నారు.



ఇద్దరు పోలీసు అధికారులు శుక్రవారం ఉదయం బెంజమిన్ నెతన్యాహు నివాసంలోకి వెళ్ళినట్లు ఓ వార్తా సంస్థ తెలిపింది. అదే సమయంలో టెల్ అవీవ్‌లోని పోలీస్ స్టేషన్‌లో సారా నెతన్యాహు సాక్ష్యమిచ్చినట్లు ఇజ్రాయెలీ రేడియో తెలిపింది.

# దలై లామాపై భారత్ వైఖరిలో మార్పు లేదు



న్యూఢిల్లీ : టిబెటన్ ఆధ్యాత్మిక గురువు దలై లామాపై భారతదేశ వైఖరిలో ఎటువంటి మార్పు లేదని విదేశాంగ శాఖ శుక్రవారం స్పష్టం చేసింది.టెబెట్ నేతలు భారతదేశంలో నిర్వహించే కార్యక్రమాలకు దూరంగా ఉండాలని కేంద్ర ప్రభుత్వం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు సలహా ఇచ్చినట్లు ఇటీవల ప్రచారం జరిగిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రవీశ్ కుమార్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక గురువు దలై లామాపై భారత ప్రభుత్వ వైఖరి స్పష్టంగా, నిలకడగా ఉందన్నారు. ఆయన గౌరవనీయుడైన ఆధ్యాత్మిక నేత అని పేర్కొన్నారు. ఆయనను భారతీ యులు సమున్నతంగా గౌరవిస్తారన్నారు. ఆ వైఖరిలో ఎటువంటి మార్పు లేదని వివరించారు. భారతదేశంలో ఆయన మతపరమైన కార్యకలాపాలను నిర్వహించే స్వేచ్ఛ ఆయనకు పూర్తిగా ఉందన్నారు.

విదేశాంగ శాఖ ఈ వివరణ ఇవ్వవలసిన పరిస్థితికి అసలు కారణం కేబినెట్ కార్యదర్శి పీ కే సిన్హా పంపించిన ఓ నోట్ అని తెలుస్తోంది. ఆయనకు విదేశాంగ శాఖ కార్యదర్శి విజయ్ గోఖలే పంపిన నోట్‌పై స్పందిస్తూ ప్రభుత్వ ఉన్నతాధికారులకు, అగ్ర శ్రేణి నాయకులకు కొన్ని మార్గదర్శకాలు పంపించినట్లు సమాచారం. భారతదేశం-చైనా మధ్య సంబంధాలకు సున్నితమైన విషయం అయినందువల్ల దలై లామా మార్చి-ఏప్రిల్‌లో భారతదేశంలో నిర్వహించే కార్యక్రమాలకు దూరంగా ఉండాలని ఈ నోట్‌లో ఉన్నట్లు సమాచారం. దలై లామా ప్రవాస జీవితం 60 ఏళ్ళు పూర్తవుతున్న సందర్భంగా ఆయన ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

## కవి సమయం

### 'పోలీస్ పార్టనర్'

పార్టనర్ - పార్టనర్
పోలీస్ పార్టనర్
నువ్వంటే! .. అదుర్
నువ్వంటే! .. బెదుర్
ఆ అదురు - ఆ బెదురులేకుంటే!
పెల్సి - పెచ్చి రేగిపోరా! జనుల్
ఆ అదును పెట్టుకొని
ఎదుటోడ్ని బురిడీ కొట్టావంటే;
నీ చేయి కల్పుతారు
నీదింతా! - నా దింతా అని
నిన్ను వాటా కల్పుతారు... ॥పార్టనర్॥
ఎంతటి సమస్యనైనా!
సూక్ష్మంగా దృక్పథ కోణాలతో
చిక్కుముడులు విప్పేటంతటి వాడివి,
ఆత్మ రక్షణకై మీ ప్రొటెక్షన్
కావాలంటారు - అలాంటిది
ఎవడు చూసినా - పోలీసోడ్ని నమ్మొద్దంటారు
ఎందుకనీ?!
సంబంధాలు పెట్టుకోవద్దంటాడు
ఎందుకనీ!?
ముందుకొంగి నమస్కరిస్తుంటారు
నీ కాళ్ల దగ్గర కొచ్చి
వెనుదిరిగి తిట్టి పోస్తుంటారు
ఎందుకనీ!?
ఏమిటో దుస్థితి? - ఏమిటీ దుర్గతి?... ॥పార్టనర్॥
మాటకాయడమంటేన్!.. ప్రాణం పోయినంత
పనేగదా!
మీలో ఒక్కడు వెధవ పనిచేస్తే;
తమ వ్యవస్థనే తప్పుపడుతుంటారు
నిబంధనలకు వ్యతిరేకముగా తిరిగే
వాహనాలను నిర్బంధించుట మంచిదే!
లాలూచీపడి...
ప్రభుత్వ ఆదాయాన్ని గండిపరుస్తుంటారు
ఇది జగమెరిగిన సత్యమే గదా!
ఆ, ప్రవర్తన - పాలించే ప్రభుత్వానికి
చుక్కెదురేగదా! పార్టనర్
ఆ, చుక్కెదురు - రే చుక్కగా మారకుండా
చూసే బాధ్యత మీదే గదా పార్టనర్... ॥పార్టనర్॥

... కవితా రచన
యల్.సిద్ధూ
సెల్ నెం : 7702977293

## పంచాంగం

మాసం : ఫాల్గుణ ; తిథి: విదియ తె.3.58; ఉత్తర రా.10.30; ఉ.శే.వ.7.39వ | శనివారం 03-03-2018

a **మేషం** : గృహంలో మార్పులు, చేర్పులు అనుకూలమైన కాలం. బంధువులను కలుసుకుంటారు. స్త్రీలకు షాపింగ్‌లోనూ, వాహనం నడుపుతున్నపుడు ఏకాగ్రత ముఖ్యం. రావలసిన ధనం వసూలు విష యంలో శ్రమాధిక్యత, ప్రయాస లెదుర్కొంటారు. నూతన పరిచయాలు, వాతావరణం సంతృప్తి నిస్తాయి. b **వృషభం** : బ్యాంకుల్లో మీ పనుల్లో స్వల్ప ఆటంకాలు ఎదుర్కో వలసి వస్తుంది. కుటుంబ కలహాలు, ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయి. రియల్ ఎస్టేట్ రంగాల వారికి నూతన వెంచర్లు కలిసివస్తాయి. ఇచ్చిపుచ్చుకునే వ్యవహారాలు, ఒప్పందాల్లో మెలకువ వహించండి. C **మిథునం** :స్త్రీలకు, గృహ వాతావరణం, సంతానం వైఖరి వల్ల చికాకులు తప్పవు. కళాకారులకు, క్రీడాకారులకు మంచి గుర్తింపు రాణింపు లభిస్తుంది. పలుకుబడి కలిగిన వ్యక్తుల పరిచయం వల్ల పనులు అనుకూలిస్తాయి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణం మంచిది కాదు. d **కర్కాటకం** :విదేశీ వస్తువుల పట్ల ఆకర్షితులవుతారు. ప్రముఖు లను కలుసు కుంటారు. బంధువుల రాకతో గృహంలో సందడి నెలకొంటుంది. మీ సంతానం ఉన్నతి కోసం కొత్తకొత్త పథకాలు రూపొందిస్తారు. స్త్రీలలో ఒత్తిడి, హడావుడి అధికమవుతాయి. e **సింహం** : పోస్టల్, కొరియర్ రంగాల వారికి ఒత్తిడి, పనిభారం అధికమవుతుంది. నిరుద్యోగులకు సదావకాశాలు లభించిన సద్వినియోగం చేసుకోలేరు. ఉపాధ్యాయులకు పై అధికారుల నుంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. మీ కళత్ర మొండివైఖరి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది. f **కన్య** : కొంతమంది మీతో సన్నిహితంగా ఉంటూనే చాటుగా అపకారం తలపెట్టేందుకు యత్నిస్తారు. చిన్ననాటి మిత్రులను, ప్రియమైన వ్యక్తులను కలుసుకుంటారు. స్థిరాస్తిని కొనుగోలుచేయు యత్నాలు ఫలిస్తాయి. పనులు మొదట్లో మందగించినా క్రమేపీ పూర్తికాగలవు. కుటుంబీకులతో దైవ దర్శనాలు చేసుకోగలగుతారు. g **తుల** : కాంట్రాక్టర్లకు కార్మికులతో సఖ్యత నెల కొంటుంది. కుటుంబ సభ్యుల వైఖరిని సమీక్షించుకుంటారు. నిరుద్యోగులకు తాత్కాలిక అవకాశం లభిస్తుంది. పెద్దలతో కుటుంబ విషయాలు చర్చించి ఒక నిర్ణయం తీసుకుంటారు.

# యుగాలు విలువలుచాటే యాగాలు

## సంకీర్తన



**యాగాల్లో రకాలు...**
**అశ్వమేధ యాగం,**
**సర్ప యాగం,**
**రాజసూయ యాగం,**
**పుత్రకామేష్టి యాగం,**
**అశ్వజిత్ యాగం, వరుణయాగం.**

యజ్ఞం లేదా యాగం ఒక విశిష్టమైన హిందూ సంప్రదాయం. భారతదేశంలో పురాణకాలం నుంచి వివిధ రకాలైన యజ్ఞాలు జరిగాయి. దేవతలకు తృప్తి కలిగించం యజ్ఞం లక్ష్యం. సాధారణంగా యజ్ఞం అనేది అగ్ని (హోమం) వద్ద వేదమంత్రాల సహితంగా జరుగుతుంది. ఇందుకు అనుబంధంగా అనేక నియమాలు, సంప్రదాయాలు ఉన్నాయి. అగ్ని హోత్రం అనేది యజ్ఞంలో ముఖ్యమైన అంశం యజంలో ఒకటిగాని అంతకంటే ఎక్కువగాగాని హోమాగ్నులు ఉంటాయి. ఆ అగ్నిలో నెయ్యి,పాలు ధాన్యం, వంటివి పోస్తుంటారు.

**అశ్వమేధ యాగం :**

అశ్వమేధ యాగం వేద కాలం నుంచి వస్తున్న రాజ సాంప్రదాయాలలో అతి ముఖ్యమైనది. ఈ యాగము వివరముగా యజుర్వేదములో చెప్పబడినది. ఋగ్వేద ములో గుర్రపు బలి గురించి, శ్లోకాలలో కొంత ప్రస్తావన ఉన్నా, యజుర్వేదములో చెప్పినంత వివరముగా చెప్పబడిలేదు. గాయత్రీ పరివార్ 1991 నాటి నుంచి జంతు బలి లేకుండా, అశ్వ మేధ యజ్ఞాన్ని ఆధునిక శైలిలో నిర్వహిస్తున్నారు. అశ్వమేధ యాగాన్ని కేవలం రాజ వంశానికి చెందిన వారు మాత్రమే చేయాలి. ఈ యాగం ఉద్దేశ్యం ఇరుగు పొరుగు దేశాల రాజ్యాల పై ఆధిపత్యాన్ని తెలుపడం తమ రాజ్యం యొక్క గొప్పతనాన్ని చాటుకోవడం. ఈ యాగంలో దృఢంగా ఉండే 24 నుంచి 100 సంవత్సరాల మధ్య వయసు గల మేలు జాతి మగ గుర్రాన్ని మాత్రమే వాడతారు. గుర్రాన్ని మంత్ర జలంతో శుద్ధి చేశాక, ఋత్వికులు దాని చెవిలో మంత్రాలను పఠిస్తారు. ఎవరైనా ఈ గుర్రాన్ని ఆపబోయే వారికి శాపాలను ఇస్తూ, ఒక కుక్కను చంపి సంకేతికంగా శిక్షను తెలియచేస్తారు. ఆ తర్వాత గుర్రాన్ని ఒక సంవత్సరరకాలం (కొంతమంది అర్ధ సంవత్సర కాలమని చెపుతారు) యధేచ్ఛగా తిరగడనికి ఈశాన్య దిశగా వదిలేస్తారు. ఈ గుర్రాన్ని సూర్యునితోనూ, సూర్యుని సాంవత్సరిక గమనముతోనూ పోలుస్తారు. అశ్వము శత్రు రాజ్యంలో సంచరిస్తే నిర్వాహకుడు ఆ శత్రు రాజ్యాన్ని ఆక్రమించుకుంటాడు. గుర్రాన్ని ప్రతీ ఆపద, ఇబ్బందుల నుంచి కాపాడడానికి తోడుగా రాజ కుమారులు కాని సేనాధిపతులు గాని ఉంటారు. నిర్వాహకుని ఇంట్లో ఈ గుర్రం తిరిగే కాలంలో యజ్ఞ యాగాదులు జరుపుతారు.

గుర్రం తిరిగి వచ్చాక మరికొన్ని ఆచారాలను పాటిస్తారు. మరి మూడు గుర్రాలతో ఈ అశ్వాన్ని బంగారు రథానికి కాడి వేసి కట్టి ఋగ్వేదాన్ని పాటిస్తారు. ఆ తర్వాత గుర్రాన్ని స్నానమాడించి, మహారాణీ, తన పరిచారకులు గుర్రాన్ని నేతితో అభ్యంగనమాచరిస్తారు. మహారాణీ ముందు కాళ్లను, పరిచారకులు కడుపు భాగాన్ని, వెనుక కాళ్లను అభ్యంగనమాచరిస్తారు. అశ్వము తల, మెడ, తొకలను బంగారు ఆభరణములతో అలంకరిస్తారు. నిర్వాహకుడు గుర్రానికి రాత్రి నైవేద్యాన్ని సమర్పిస్తాడు. ఆ తర్వాత గుర్రాన్ని, ఒక కొమ్ములులేని మగ మేకను, ఒక గోమృగాన్ని (అడవి బర్రె)ని అగ్ని గుండానికి దగ్గరగా బలి పీఠానికి కట్టి వేస్తారు. ఇంకా 17 జంతువులను గుర్రానికి కడతారు. ఇంకా చాలా పెంపుడు అడవి జంతువులను (ఒక వ్యాఖ్యాత ప్రకారం మొత్తం 609 జంతువులు) వేర్వేరు బలి పీఠాలకు కట్టి వేస్తారు.అప్పుడు ఆ గుర్రాన్ని బలి చేస్తారు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

## ప్రత్యేక హోదా కోసం నిరాహారదీక్ష




భీమునిపట్నం : తగరపువలస లో రాష్ట్రానికి ప్రత్యేక హోదా కోరుతూ సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో తగరపువలస జంక్షన్ లో శుక్రవారం నిరాహారదీక్ష చేశారు. ఈ సందర్భంగా నగర కార్యవర్గ సభ్యులు అల్లు బాబూరావు మాట్లాడుతూ రాష్ట్ర విభజన తరువాత రాష్ట్రానికి ప్రత్యేక హోదా, జిల్లా కు రైల్వే జోన్ ఇస్తామని చెప్పిన ప్రభుత్వం నాలుగు ఏళ్ళు అయినను ఇంకా ఇవ్వకపోవడం బాధాకరమని అన్నారు.అంతే కాదు ఈ ఏడాది బడ్జెట్ లో రాష్ట్రానికి తగిన కేటాయింపులు లేకపోవడంతో చాలా ఆగ్రహానికి గురిచేస్తోందనీ తెలిపారు. సిపిఎం నగర ఉపాధ్యక్షుడు ఆర్ ఎస్. ఎన్ మూర్తి మాట్లాడుతూ ఎపి ని ఉద్ధరించడానికి బిజెపి, టీడీపీ జట్లు కట్టి నట్లు నటించాయనీ అన్నారు. ఏదో ఘనకార్యం చేస్తున్నట్లుగా చంద్రబాబు ఢిల్లీ 28 సార్లు వెళ్ళి ఏదీ సాధించకుండా ఉందని చెప్పారు.చివరకు ప్రత్యేక హోదా కూడా లేదని తెలిపారు. ఇప్పటికే ఆలస్యమయిందనీ హోదా తెచ్చుకోవడం కొరకు ప్రజాసంఘాలు సైతం పోరాటం చేయటానికి సిద్ధంగా ఉండాలనీ చెప్పారు. ఇంకా ఈ కార్యక్రమంలో నాగోతి అప్పలరాజు,ద్వార కృష్ణ (సిపిఐ), ఎస్. అప్పలనాయుడు, రవ్వ నర్సింగరావు(సిపిఎం) తదితరులు పాల్గొన్నారు.

## జీవితాలను తీర్చిదిద్దేవి గ్రంథాలయాలే !


### చీఫ్ పోస్ట్‌మాస్టర్ జనరల్ కె.సుబ్రహ్మణ్యన్


ప్రసంగిస్తున్న చీఫ్ పోస్ట్‌మాస్టర్ జనరల్ కె.సుబ్రహ్మణ్యన్

అనకాపల్లి : జ్ఞాన సముపార్జన సాధనకు, జీవితాలను తీర్చిదిద్ద గల శక్తి గ్రంథాలయాకు మాత్రమే ఉందని పోస్టల్ శాఖ చీఫ్ పోస్ట్‌మాస్టర్ జనరల్ .సుబ్రహ్మణ్యన్ (ఏపీ సర్కిల్) పేర్కొన్నారు. శ్రీ గౌరీ గ్రంథాలయాన్ని గురువారం రాత్రి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పుస్తకం, గ్రంథాలయాన్ని మించిన స్నేహితులు లేరన్నారు. పుస్తకాన్ని ప్రేమించినవాడే నిజమైన పాఠకుడు అన్నారు. మారుతున్న స్పీడు యుగం, పెరిగిన సాంకేతిక పరిజ్ఞానం నేపథ్యంలో 75 ఏళ్ల ఘన చరిత్ర కల్గిన శ్రీ గౌరీ గ్రంథాలయాన్ని ఇ-గ్రంథా లయంగా తీర్చిదిద్ద డమే కాకుండా యువతకు మార్గదర్శిగా శ్రీ గౌరీ గ్రంథాలయం నిలిచిం దన్నారు. ఈ స్థాయికి తీసుకువచ్చిన గ్రంథాలయ నిర్వహ కులను ఆయన అభినం దించారు. పఠనాశక్తిని ప్రతి ఒక్కరూ పెంపొందిం చుకోవాలని సూచించారు. సాంకేతిక పరి జ్ఞానం పెరిగినప్పటికీ గ్రంథాలయాలకు ఆదరణ తగ్గలేదని అందుకు నిదర్శనం శ్రీ గౌరీ గ్రంథా లయ మేనని ఆయన కొనియాడారు. విద్యార్థుల్లో ఆలోచనా శక్తిని, సమాజం పట్ల బాధ్యతను గ్రంథా లయాలు పెంచుతాయన్నారు. విద్యార్థి దశ నుంచి సామాజిక అంశాలుపై అవగాహన, పోటీ తత్వం అల వర్చుకోవాలన్నారు. అనంతరం గ్రంథాలయంలో మహిళా, బాలల, పోటీ పరీక్షలు, పత్రికలు విభాగాలను, పూర్వపు చరిత్ర పుస్తకాలను సందర్శించారు. కార్యక్రమంలో పోస్టల్ శాఖ సూపరింటెండెంట్ కె.ఎల్.నాయుడు, గ్రంథా లయ అధ్యక్ష కార్యదర్శులు మళ్ల సత్యనారాయణ, కాండ్రేగుల వెంకటరమణ, మాజీ కార్యదర్శి మళ్ల బాపునాయుడు, సభ్యులు బి.ఆర్.ఎస్. అప్పల స్వామి నాయుడు, బొడ్డేడ అప్పలనరసయ్య, పోస్టల్ శాఖ ప్రతినిధులు కె.వి.నాయుడు, గట్టి బ్రహ్మాజీ, పాఠకులు పాల్గొన్నారు

## కన్నులపండుగగా స్వామి వారి డోలోత్సవము





సింహాచలం : సింహగిరి పై వెంచేసియున్న శ్రీ వరహా లక్ష్మి నరసింహస్వామి వారి డోలోత్సవ్‌మ్ కన్నుల పండగగా జరిగినది స్వామి వారిణి ఉదయం 6.15ని॥ లకు మెట్ల మార్గం గుండగా స్వామి వారు పుష్కరిణి చేరుకోగా అనం తరం సోదరి పైడి తల్లమ్మని పెల్లి చేసు కోడానికి కూతురిని అడగగా మొదట నిరీకరించగా తదుపరి చెర్చలు అనంతరం సోదరి పైడితల్లి అంగీకారం తెలిపిన పిదప స్వామీవారు ఆనందంతో పుష్కరణిలో సంబరాలు జరుపు కొంటారు. దీనినే డోలోత్సవము, చూర్ణోత్సవమ్, వసం తోత్సవం అంటారు ఈ కార్యక్రమాన్ని అర్చకస్వాములు, వైదిక స్వాములు, దేవస్థాన ఈఓ కె.రామాచంద్రమోహన్ దంప తులు, ఏఈఓఆర్‌విఎస్ ప్రసాద్, ఇతర దేవస్థాన సిబ్బంది, భక్తకోటి అధ్వర్యంలో కడురమ్యంగా జరిగినది.

## ప్రత్యేక హెూదాతోనే అభివృద్ధి

### వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పిళ్ళా విజయకుమార్



విజయనగరం: ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకహెూదా లభిస్తేనే ఉత్తరాంధ్ర జిల్లాలు అభివృద్ధి చెందుతాయని వై.యస్సార్. కాంగ్రెస్ పార్టీ జిల్లానాయకులు పిళ్ళా విజయకుమార్ పేర్కొన్నారు.శు క్రవారం పట్టణంలోని ఆర్టీసి కాంప్లెక్స్ వద్ద వామపక్ష పార్టీలు ఏర్పాటు చేసిన నిరశన దీక్ష శిభిరాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు.విభజన చట్టంలో పేర్కొన్న ఉత్తరాంధ్ర విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల అభివృద్ధికి కేటాయించిన నిధులు కేంద్రం ఇవ్వకుండా కేవలం యాభైకోట్లు మాత్రమే విడుదల చేసి ఉత్తరాంధ్ర ప్రజలను మోసం చేస్తే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పట్టించుకోకపోవడం దురదృష్ట కరమని ఆయన అన్నారు.విశాఖరైల్వేజోన్ ఏర్పాటు కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దోబూచులాట మద్య ప్రకటనకు కూడా ోచుకోలేదని విజయకుమార్ అసహనం వ్యక్తం చేశారు. అదేవిధముగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జిల్లాకు, ఉత్తరాంధ్రకు శాసన సభలో పలు వరాలు ప్రకటించి, వాటిని అమలు చేయ కుండా నాలుగేళ్లుగా కాలయాపన చేస్తున్నారని ఆయన విమర్శించారు.ప్రత్యేకహెూదా సాధించేవరకు వై.యస్సార్ కాంగ్రెస్ పార్టీ విశ్రమించదని కలసి వచ్చిన వారందరితో కలసి పోరాడుతుందన్నారు.రాష్ట్రంలో వై.యస్.జగన్, బొత్స సత్యనారాయణల నాయకత్వంలో విభజన హామీలుతో పాటు చంద్రబాబునాయుడు ప్రకటిం చిన వరాలు అమలు జరిగే వరకు తమ పోరాటం ఆగదని విజయకుమార్ అన్నారు.ఆయనతో పాటు దీక్ష శిభిరాన్ని సందర్శించిన వారిలో వైసిపి నాయకులు పిలకా శ్రీను, ముల్లు త్రినాధ్, పిన్నింటి చంద్రమౌళి, రెడ్డి రాము, డి.సోమునాయుడు, పృధ్వి, మహంతి గణపతి తదితరులు ఉన్నారు.

## గజలక్ష్మీదేవికి పంచామృతాభిషేకాలు



విజయనగరం: ప్రముఖ భారతీయ తత్త్వదర్శన కేంద్రం శ్రీక్షేత్రమ్‌లో కొలువైయున్న అష్టలక్ష్మీసమేత ఐశ్వర్య వేంకటేశ్వరస్వామి దేవాలయంలో గజలక్ష్మీదేవికి పంచా మృతాభి షేకాలు గావించారు. శుక్రవారం ఉదయం దేవాలయం ప్రధాన అర్చకులు అంపోలు లక్ష్మీనరసింహా చార్యులు వేదమంత్రాల నడుమ గజలక్ష్మిదేవికి స్నపనము, అర్చన, పంచామృతాభిషేకాలు గావించారు. ఈ ఉత్సవంలో దేవాలయం ధర్మకర్త దుర్గాబాలాజీ, ఉమాదేవి దంపతులు, భక్తులు పాల్గొన్నారు.

## అలరించిన అమ్మవారి జాతర




విజయనగరం: స్థానిక కొత్తపేట లోని శ్రీముత్యాలమ్మదేవి ఉత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి ఘనంగా ఘటాల ఊరేగింపు, జాతర జరిగింది. వివిధ జానపధకళారూపాలతో



గుంటూరు వారి వీధి నుంచి ఊరేగింపు బయలుదేరి పట్టప పురవీధులు తిరి గింది. అష్టవిధ అమ్మవారి రూపాలతో విచిత్ర వేషధారణతో..వివిధ కళారూపా లతో వీధులు కోలాహలంగా మారాయి. తదుపరి నృత్యగానాలు అలరించాయి. మంగళతూర్యాలతో జరిగిన ఈ కార్య క్రమాలన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేసి అమ్మ వారిని దర్శించుకున్నారు.

## రెండు కోట్ల 25 లక్షల రూపాయల వ్యయంతో రాజగోపురం నిర్మాణం

### 4న రాజగోపురానికి శంకుస్థాపన



అనకాపల్లి : ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీ నూకాంబిక అమ్మవారి రాజగోపురం శంకుస్థాపన ఈనెల 4వ తేదీ ఉదయం 4.21 నిమిషాలకు చేయనున్నట్టు ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. శుక్రవారం అమ్మవారి ఆలయం వద్ద దేవాదాయ ఇంజనీరింగ్ అధికారులు, పార్టీ నాయకులతో కలిసి ఆయన మాట్లాడుతూ రెండు కోట్ల 25 లక్షల రూపాయల వ్యయంతో రాజగోపురం నిర్మాణ పనులను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం రాజగోపురం నిర్మాణ పనులను ఏ విదంగా చేపట్టారో అదేవిదంగా ఇక్కడ నూకాంబిక అమ్మవారి రాజగోపురం చేపట్టడం జరుగుతుందన్నారు. విజయవాడ కనకదుర్గమ్మ అమ్వవరి ప్రాకార మండపం ఏ విదంగా ఉందో అదే విదంగా ఇక్కడ ఆలయ ప్రాకార మండపాన్ని అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. అలాగే ఎమ్మెల్యే నిధుల నుంచి ఆలయం పక్కన కోటి రూపాయల వ్యయంతో భక్తులు వంటలు చేసుకోవడానికి షెడ్డులు నిర్మిం చడం జరుగుతుందన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా రెండు కోట్ల 75 లక్షల రూపాయలతో కొత్త అమావాస్య జాతర అనంతరం ప్రాకర మండపం, అలివేట్టి మండపం కూడా అబివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సుజాత, టీడీపీ నాయకులు కొణతాల వెంకటరావు, బిఎస్ఎంకె జోగినాయుడు, ఆడారి జగన్నాధరావు, డాక్టర్ కెకెవి నారాయణరావు, డాక్టర్ విష్ణుమూర్తి, సత్యవతి, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమణలు తొలగింపు



భీమునిపట్నం : నేరళ్ల వలస కోలని లో గల వికలాంగుల కోలని దగ్గర వున్న ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మిస్తున మూడు షేడ్ లను భీమిలి డిప్యూటీ తహసిల్దార్ ఎ. త్రినాద్ రెవెన్యూ ఇన్ స్పెక్టర్ లు బి.రామకృష్ణ ,వెంకటేష్ లు వెళ్లి వాటిని సిబ్బంది ని తీసుకొని వెళ్లి తొలగించారు. ప్రభుత్వ భూమిలో ఎటు వంటి ఆక్రమణలకు ప్రయత్నం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డిప్యూటీ తహసీల్దార్ త్రినాద్ అన్నారు.

## హోలీ వేళ విషాదం


మృతి చెందిన సాయి

విశాఖ క్రైం: నగరంలో జరిగిన హోలీ వేడుకల్లో అప శృతి చోటుచేసుకుంది. అంత వరకు సరాదాగా సహ చర స్నేహితు లతో ఆడుతూ, పాడుతూ బీచ్‌లోకి దిగిన బాలుడ్ని కెరటం ఎత్తుకు పోయింది. దీంతో అంతవరకు సందడిగా వున్న బీచ్ శోక సముద్రాన్ని మిగి ల్చింది. వివరాల్లోకి వెళితే... హోలీ సందర్భంగా శుక్రవారం చిన్నపెద్ద తేడా లేకుండా పెద్ద ఎత్తున రోడ్డుపైకి వచ్చి రంగులు పూసుకుంటూ సందడి చేశారు. వేడుకల్లో భాగంగా నగరంలోని దొండపర్తి ప్రాంతంలోని కుమ్మరివీధికి చెందిన సాయి(14) రైల్వే గ్రౌండ్స్‌లో ఆడుకుంటానని తన ఇంట్లో వారికి చెప్పి తన స్నేహితులతో హోలీ వేడుకలు జరుపుకునేందుకు బీచ్‌కు వెళ్లాడు. ఈ సందర్భంగా అందరితో పాటు తాను కూడా బీచ్‌లో ఈత కొట్టేందుకు దిగాడు. అయితే ఒక్కసారిగా వచ్చిన కెరటం చిన్నారి సాయిని ఎత్తుకుపోయింది. దీంతో స్నేహితులు, బీచ్ వద్ద వున్న పర్యాటకులు పెద్ద ఎత్తున కేకలు వేస్తూ భయాందోళనకు గురయ్యారు. విషయం తెలుసుకున్న బీచ్ సిబ్బంది అక్కడకు చేరుకుని బాలుడికి కోసం గాలించారు. చివరకు గల్లంతైన బాలుడు సాయి శవమై ఒడ్డుకు చేరాడు. మృతుడు సాయి నగరంలోని అక్కయ్యపాలెంలో ఎన్‌టి స్కూల్‌లో ఎనిమిదవ తరగతి చదువుతున్నాడు. ప్రమాదవశాత్తు సాయి మరణించిన విషయాన్ని తెలుసుకుని తల్లిదండ్రులు, బంధువులు పెద్ద ఎత్తున బీచ్‌కు చేరుకున్నారు. బీచ్ ప్రాంతంలో, కుమ్మరివీధిలో విషాదం చోటుచేసుకుంది. ఈ మేరకు మూడో పట్టణ సిఐ ఇమ్మానియేల్ రాజ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బాలుడి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కెజిహెచ్‌కు తరలించారు.

## ఘనంగా సంపత్ వినాయక ఆలయ 10వ వార్షికోత్సవం



అనకాపల్లి : పట్టణంలో లక్ష్మిదేవిపేటలో వేంచేసియున్న శ్రీ సంపత్ వినాయక ఆలయ పదవ వార్షికోత్సవ శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి ఆలయంలో వేద పండితులు, ప్రాతకాలర్చన, మహాగణపతిపూజతో మొదలై లక్ష్మీ గణపతి హోమంతో ముగించారు. అనంతరం వందలాది భక్తులు సంపత్‌వినాయకుడిని దర్శించుకన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పరుచూరి భాస్కరరావు, హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అనంతరం అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పీలా బాబు, కొమ్మనాపల్లి వాసు, కిర్లసూరిబాబు, కె. సాయి, కె. నాగార్జున, కె. రాజశేఖర్, కె. లక్ష్మణ్, కె. వెంకటేష్, ఎం. సిద్ధార్ద్ తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో ఈ నెల 5న వైసీపీ ధర్నా

### రాజకీయ వ్యవహారాల సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు




విజయనగరం: ఐదుకోట్ల ఆంధ్రుల ఆకాంక్షగా చెప్పుకొనే రాష్ట్రానికి ప్రత్యేకహెూదా పోరాటంలో భాగంగా వై.యస్సార్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు వై.యస్.జగన్‌మోహన్ రెడ్డి పిలుపు మేరకు ఈ నెల 5న వైసిపి అద్వర్యములో దేశరాజధాని, ఢిల్లీలో ధర్నా నిర్వహించనున్నట్లు జిల్లా వై.యస్సార్.కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు(చినశ్రీను) తెలిపారు. శుక్రవారం స్థానిక సత్యాకార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రత్యేకహెూదా సాధనతోనే రాష్ట్రంతోపాటు జిల్లాలో కూడా అభివృద్ధి జరుగు తుందని ఆయన అన్నారు. గురువారము కలక్టరు కార్యాలయం ఎదుట వైసిపి రాష్ట్ర సీనియరు నాయకులు బొత్స సత్యనారాయణ నాయకత్వంలో జరిగిన మహాధర్నాకు విచ్చేసి సంఘీభావం తెలిపిన వామ పక్ష పార్టీల నేతలు, పలు ప్రజాసంఘాలు, ప్రజలకు జిల్లా వైసిపి ధన్యవాదములు తెలిపింది .ఢిల్లీలో జరిగే ధర్నాలో జిల్లాకు చెందిన పార్టీ శాసన సభ్యులు, ముఖ్యనేతలు పాల్గొంటారని ఆయన తెలిపారు.

ఎన్నో కుటుంబాలు రోడ్డున పడి, మరికొందరు మానసిక ఒత్తిడిలతో మరణాలకు కారణమైన అగ్రిగోల్డు బాధితుల సమస్యను రాష్ట్రప్రభుత్వం పరిష్కరించకుండా సమస్య పరిష్కారం నకు నాది బాద్యత అనిచెబుతున్న చంద్రబాబు నాయుడుకి చిత్త శుద్ధి ఉంటే బాధితులకు చెల్లించవలసిన నాలుగువేల కోట్ల రూపాయలు రాష్ట్ర బడ్జెట్‌లో పెట్టాలని శ్రీనివాసరావు కోరారు. అగ్రిగోల్డు సమస్యను పరిష్కరించాలని వైసిపి వామపక్షాలు అసెంబ్లీలో ప్రభుత్వానికి సూచించినప్పటికి, ప్రభుత్వంలో చలనం రాలేదని, వైసిపి, వామపక్షాలు-అగ్రి బాదితుల తరపున ఉద్యమించి పోరాడిన పిదప చనిపోయిన వారికి ప్రభుత్వం ఐదులక్షల పరిహారం ప్రకటించిందని, ఈ సమస్య పూర్తి పరిష్కారం జరిగేవరకు బాధితు లకు బాసటగా వైసిపితో పాటు, ఆపార్టీ ఏర్పాటు చేసిన బాదితు లకు బాసటగా ఏర్పాటైన కమిటీ పోరాటం కొనసాగిస్తుందని మజ్జి శ్రీనివాసరావు తెలిపారు.సమావేశంలో పార్టీ జిల్లా నాయకులు పిళ్ళా విజయకుమార్, ఎం.ఎల్.ఎన్.రాజులు పాల్గొన్నారు.

## సరుగుడులో తాగునీటి సమస్య తీర్చాలి

నాతవరం : సరుగుడు పంచాయతీలో తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసు కోవా లని బిజెపి నాయకులు అధికారులను కోరారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షురాలు యాగం సత్యకళ, జిల్లా కార్యవర్గ సభ్యులు పేకూరి బుల్లిదొర, పంచాయతీ అధ్యక్షులు నడిగట్ల లక్ష్మి మాట్లాడుతూ ప్రతీ వేసవిలో సరుగుడు పంచాయతీ వాసులు తాగునీటి కష్టాలు పడుతున్నారన్నారు. గ్రామంలో సగానికి పైగా తాగునీటి బోర్లు పని చేయ లేదన్నారు. బావులు అడుగంటిపోతున్నా యన్నారు. కావున తాగునీటి సమస్య తీర్చాలని తహసీల్దార్, ఎంపిడిఒలకు విన్నవించినట్లు వారు తెలిపారు.

వెన్నెల ఫంక్షన్ హాల్ ప్రీ
సెంట్రల్ ఏసీ
హోటల్ అరిటాకు ఏస వారి
ఎన్.ఎ.డి. జంక్షన్, వైజాగ్.
అతి తక్కువ రేట్లకే క్యాటరింగ్ & హాస్టల్స్
ఆఫీస్‌లకు ఫుడ్ సప్లయ్ హోటల్‌లో రూ. 79/-లకే
30 రకాల ఐటమ్స్‌తో విందు భోజనం
72889 99970

# నేరాలు అదుపులో రాజీపడను

## పరవాడ సిఐ స్వామినాయుడు



పరవాడ : శాంతి భద్రతలకు ఎవరు విఘాతం కలిగించిన సహించేదిలేదుని పరవాడ సిఐ స్వామినాయుడు అన్నారు. మండలములో శాంతి భద్రతలు, నేరాలు అదుపు,బాదితులుకు అందించే సేవలుపై శుక్రవారము అయన విజయభాను ప్రతినిధితో మాట్లడుతూ మండల ములో కొన్ని వేలుమంది ప్రజలుకు సుమారు ముప్పై మంది సిబ్బందితో పోలీసు విదులు పక్కాగా అమలు అయ్యందుకు చర్యలు తీసు కున్నట్లు చెప్పారు. దొంగతనాలు నీరోదించడ ములో పోలీసులుతో ప్రత్యేక బృందాలును ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. రాత్రివేళల్లో గస్తీలను ముమ్మరంచేసి తానే ప్రత్యేకంగా పరిశీలన చేసేందుకు కృషి చేయనున్నట్లు పేర్కొన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటివారైన సహించేది లేదున్నారు. ఎవరు సిపార్సులుకు లొంగకుండా పోలీసు సేవలు ప్రజలుకు నేరుగా అందిస్తామన్నారు. ఉన్నాతాది కారుల అదేశాలుమేరకు బాధితులుకు అండగా నిలుస్తామన్నారు. స్టేషనుకు వచ్చే బాదితులుకు ఏలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకొనే విదంగా సిబ్బందిని అదేశించిన్నట్లు చెప్పారు. యువత పెడత్రోవ పట్టకుండా తల్లిదండ్రులు పర్యవేక్షించాలన్నారు. ఎక్కడ ఇవ్‌టీజింగ్ లు జరిగినా, పిర్యాదులు వచ్చినా వారిపై చట్ట పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. నేరస్తులుపై నిరంతరము నిఘా ఉంటుందని అన్నారు. నేరాల అదుపు చేయ్యటానికి ఇప్పటికే లంకెలపాలెం, దేశపాత్రునిపాలెం, తథితర ప్రాంతాల్లో సిసి కెమారులు ఏర్పాటు చేసామన్నారు. నేరాలు అదుపులో ఎటువంటి రాజీ ఉండుదని గట్టిగా చెప్పారు. ఎవరుకైనా ఏసమస్యవచ్చినా నేరుగా తమను సంప్రదించాలని వెల్లడించారు.

## నేడు కిట్స్ కళశాలలో జాబ్ మేళా

పెద్దాపురం : పెద్దాపురం మండలం దివిలి కిట్స్ కళశాల ఆవరణలో కౌశల్ గోదావరి ఆధ్వర్యంలో శనివారం మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్టు కళశాల చైర్మన్ బేతినేడి శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సుమారు 36 కంపినీలు ఈ మెగా జాబ్ మేళాలో పాల్గొంటున్నాయని వెల్లడించారు. దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## పెద్దాపురంలో ముస్లీం సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు

పెద్దాపురం : సిరియా దేశంలో శాంతి, సౌభాగ్యాలు కలగాలని పెద్దాపురం ముస్లీం సోదరులు శుక్రవారం ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. స్థానిక షాహి జామియా మసీదు వద్ద జుమ నమాజ్‌లో మసీదు ఇమామ్ అబ్దుల్ గఫ్ఫార్ ఖాన్ నిత్యం నెత్తుటి క్రీడలో అసువులు బాసిన చిన్నారుల కోసం, సిరియా దేశంలో శాంతి కలగాలని ముస్లీంలు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్బంగా ముస్లీం అంజుమన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు, షాహి మసీదు అధ్యక్షుడు ఎం. ముక్తార్ అలీ మాట్లాడుతూ సిరియాలో కొనసాగుతున్న అంతర్యుద్ధం, ప్రపంచదేశాల ఆదిపత్యపోరు, తిరుగుబాబుదారుల పోరు, అక్కక రాజరికపు ప్రభుత్వం రసాయన దాడి ఘటనలో నలిగిపోతున్న నలిగిపోతున్న ప్రజలు, చనిపోతున్న చిన్నారుల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసినట్టు తెలిపారు.

కార్యక్రమంలో ఎంఎల్ అలీ బ్రదర్స్, ఎస్‌కె బాబులాల్, షబ్బీర్ హుస్సేన్, రిజ్వాన్, అబ్దుల్ హపీజ్, ఎస్.కె.భాషా, వలీ, జలీల్, అహ్మద్ అలీ, రబ్బాని తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల హోలీ వేడుకలు ..



కంచరపాలెం : జివిఎంసి 40 వ వార్డులో శుక్రవారం హోలీ పండుగను పురష్కరించుకొని చిన్నారులు వివిద రంగులను ఒకటి పై ఒకరు చల్లుకొని హోలీ వేడుకను ఆస్వాదించారు . మారని సంప్రదాయం. అదే కోలాహలం. ఉత్సాహంగా సాగిన సామూహిక కోలాటం. పిల్లలు.. యువకులు.. మధ్యవయస్కులు.. వృద్ధులు.. తరగని ఉత్సాహంతో ఆడుతూ పాడారు. గెంతు లేస్తూ.. స ం బ ం ా ల ్లో భాగస్వామ్యులయ్యారు. సంప్రదాయానికి దన్నుగా నిలిచారు. ముఖ్యంగా పలు ప్రాంతాల్లో సంప్రదాయక హోలీ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. పలువురు యువతి యువకులు, కోలాటం ఆడారు. కంచర పాలెం , జరిగిన వేడుక సుమారు మూడు గంటలపాటు కొనసాగింది. అన్ని వయస్సుల పురుషులు కోలాటంలో పాల్గొన్నారు. మహిళలు, యువతులు సంప్రదాయక పాటలు పాడుతూ యువకు లను ఉత్సాహపరిచారు. దూర్ర పొంతాల్లో ఉన్న వచ్చి వేడుకల్లో పాల్గొన్నారు. పలువురు యువకు లు జీన్‌ప్యాంట్లతో కోలాటం ఆడగా, ఇంకా కొందరు యువకులు సంప్రదాయక లాల్చీ, ధోవతీ ధరించి పాల్గొన్నారు. మహిళలు సంప్ర దాయక నృత్యాలు చేస్తూ.. అలరించారు.

# ప్రజా ఉద్యమాల ద్వారానే ప్రత్యేక హెూదా సాధించుకుందాం

# అఖిలపక్షాల ఆధ్వర్యంలో ధర్నా




పెద్దాపురం : ప్రజా ఉద్యమాల ద్వారానే అంధ్రాకు ప్రత్యేక హెూదా సాదించుకుందామని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి ఎం. రమేష్‌రెడ్డి అన్నారు.శుక్రవారం పెద్దాపురం తహాశీల్దార్ కార్యాలయం ఎదుట అఖిలపక్షాల పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రత్యేక హెూదా సాదాన కమిటీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి ఎం. రమేష్‌రెడ్డి మాట్లాడుతూ గత నాలుగుసంవత్సరాల నుంచి ప్రత్యేక హెూదా కోసం పోరాటాలు సాగిస్తున్న వైఎస్సార్‌సీపీ, సీపీఐ, సీపీఎం, జనసేన ఇతర పార్టీల ఉద్యమాలపై కేంద్రం ఎటువంటి రీతిలో స్పంధించకపోవడం దారుణమన్నారు. దీనికి ప్రదాన కారణం సీఎం చంద్రబాబునాయుడు ప్రదాన కారణమన్నారు. ఆంద్రాకు తీరని అన్యాయం చేస్తున్న కేంద్రప్రభుత్వంపై ఎటువంటి తిరుగుబాటు జెండా ఎగరవేయకుండా తన ప్రయోజనాల కోసం కేంద్రంతో దోబుచులాట ఆడటం దారుణమన్నారు. దీనిని ప్రజలు గమనిస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల ప్రజలు తగిన రీతిలో టీడీపీకి బుద్దిచెబుతారన్నారు. జనసేన నాయకులు తుమ్మల దొరబాబు మాట్లాడుతూ ప్రత్యేక హెూదా కోసం వామపక్షాల పార్టీలతో జనసేననాయకులు పవన్‌కళ్యాణ్ చేస్తున్న ఉద్యమం ద్వారా ప్రజలలో ప్రత్యేక హెూదాపై చైతన్య తీసుకురాగలుగుతున్నామన్నారు. ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావలసిన అవసరం ఎంతైన ఉందన్నారు. సీపీఐ నాయకులు బైలపూడి సూరిబాబు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ప్రత్యేక హెూదా కోసం ఐక్య పోరాటాలు సాగించాలన్నారు. సీపీఎం నాయకులు డి. క్రాంతికుమార్ మాట్లాడుతూ గత నాలుగుసంవత్సరాలు కాలంగా సీఎం చంద్రబాబునాయుడు ఆంద్రప్రజలను తీవ్రంగా మోసగిస్తూ తన పబ్బం గడుపుకుంటున్నారన్నారు. విభజన సమయంలో రాష్టానికి రావలసిన నిదులు కూడా రాబట్టడంలో టీడీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. అన్నింటా దగపడ్డా ఏపికి కేంద్ర న్యాయం చేసే వరకు ఉద్యమించవలసిన అవసరం ఎంతైన ఉందన్నారు. ఏఐటీయుసీ నాయకులు బోనం సోమేశ్వరరావు కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఆంద్రా విషయంలో మోసగిస్తూ ప్రజలను మభ్యపెడుతుందన్నారు. ఎంఎస్‌ఎం ప్రతినిధి ముక్తార్ అలీ మాట్లాడుతూ ప్రజలు స్వచ్ఛందంగా పోరాటాలు సాగించి, ఏపికి రావలసిన హక్కులు, నిదులు సాదించుకోవాలన్నారు. దీని కోసం అన్ని రాజకీయ పార్టీలు ముందుకు రావాలన్నారు. సీఐటీయు నాయకులు నీలపాల సూరిబాబు, సిరపురపు శ్రీనివాసరావు, గడిగట్ల సత్తిబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాష్టానికి ప్రత్యేక హెూదా ఇవ్వకపోవడం వల్ల ఎన్నో నష్టాలు జరుగుతున్నాయన్నారు. ఇతర రాష్ట్రాల కంటే ఏపీ పూర్తిగా వెనకబడిపోతుందన్నారు. దీనిని కోసం ప్రజల భాగస్వామన్ని అన్ని రాజకీయ పక్షాలు సమీకరించాలన్నారు. ఇంకా ఈ దర్నా కార్యక్రమంలో ఏపీయుడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాకుర్తి రాంబాబు, ఈర్షద్ అలీ, డి. సుదాకర్, ఎన్. వినాయక్, బద్ధి కుమార్, వైఎస్సార్‌సీపీ నాయకలు జిల్లా నాయకులు పెదిరెడ్ల రామకృష్ణ, పట్టణ కన్వీనర్ కాపుగంటి కామేశ్వరరావు, యూత్ కన్వీనర్ వి.రాజా, జనసేన నాయకులు గణేష్‌నాయుడు, తమనార లక్ష్మీదివాకర్, కర్రెడ్ల రాజా రమేష్, సీపీఎం నాయకులు వై. అనంతలక్ష్మీ, లక్ష్మీ, కూనిరెడ్డి అరుణ, కూనిరెడ్డి అప్పన్న, రొంగల వీర్రాజు, దారపురెడ్డి కృష్ణ, పెనుమాక ఎర్రా తదితరులు పాల్గొన్నారు.

# గుట్టు గుట్టుగా వ్యాపారం

## పట్టించుకోని జిల్లా అధికారులు

కాకినాడ : తూర్పుగోదావరి జిల్లాలో ముఖ్యంగా కాకినాడలో గుట్కా వ్యాపారం జోరుగా సాగుతోంది వీటిని నిషేధించిన తరువాత కూడా అత్యంత గోప్యంగా భారీస్థాయిలో జరుగుతోంది ఈ అక్రమ వ్యాపారంపై దృష్టి సరించవలిసిన జిల్లా పోలీసు అధికారులు, కస్టమ్స్ అధికారులు నిద్రావస్థలో జోగుతున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు ఈ గుట్కా ప్యాకెట్ల తయారీకి కేంద్ర బిందువుగా గుంటూరు, ప్రకాశం, కృష్ణా జిల్లాల నుండి తూర్పుగోదావరి జిల్లాకు జిల్లా నుండి పరిసర మండలాలకు యథేచ్ఛగా రవాణా జరుగుతుంది గుట్కా నమలడం వలన కేన్సర్ వస్తుందని అనేక ప్రచార కార్యకలాపాలు చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం దీనిపై చర్యలు తీసుకోలేకపోతున్నారు

**నెలకు రూ. 10 కోట్ల అక్రమ వ్యాపారం**

ఏదో గుట్కా వ్యాపారమే కదా అని తేలిగ్గా తీసేయకండి ఎందుకంటే జిల్లా కేంద్రమైన కాకినాడ దాని పరిసర మండలంలోను మారుమూల గ్రామాలలో జరిగే మొత్తం వ్యాపారం రూ.10కోట్ల వ్యాపారం సాగుతోంది ఒక్కో ప్యాకెట్టును రూ10, చొప్పున విక్రయిస్తున్నారని ఒక అంచనా అంటే రోజుకు రూ. 10లక్షల రూపాయల వ్యాపారం సాగుతోంది ఇక్కడ నుంచి ఇతర జిల్లాలకు రోజుకు రూ. 40లక్షల వరకు గుట్కా ప్యాకెట్లను అక్రమంగా రవాణా చేస్తున్నారని ప్రజల వాదన అంటే రోజుకు 50 లక్షల టర్నోవర్ ఆ లెక్కన నెలకు రూ. 15కోట్ల వరకు గుట్కా అక్రమ వ్యాపారం అడ్డు అదుపు లేకుండా యథేచ్ఛగా సాగుతోంది

ఏ షాపులో చూసిన గుట్కా ప్యాకెట్లు దర్శన మిస్తున్నాయి దీని తీవ్రత పెదపూడి మండల పరిసర గ్రామాలలో ఎక్కువుగా ఉంది కరకుదురు, రామేశ్వరం, అచ్యుతపురం, ధోమడ, గండ్రేడు, కాండ్రేగుల, తదితర గ్రామాలలోని కిల్లి కొట్లులో పెద్ద పెద్ద షాపులలో యథేచ్ఛగా సాగుతుంది షాపు యజమానులు ఈ గుట్కా ప్యాకెట్లను తమ ఇంట్లోంచి, బైక్ డిక్కిలోంచి తీసి గుట్టుగా వ్యాపారాన్ని సాగిస్తున్నారంటే అతిశయోక్తిగా ఉంది కొన్ని షాపులు వారైతే మా పెదపూడి మండల పోలీసులు పెద్ద పట్టించుకోరండి రాజకీయ నాయకులతో ఫోన్ చేయిస్తే సరిపోతుంది అది కాకపోతే వాళ్ళకి కావాలిసింది వాళ్లకు ఇచ్చేస్తాం అని అంటున్నారని ప్రజలు తెలుపుతున్నారు. అంటే పెదపూడి పోలీస్ యంత్రాంగానికి ముడుపులు అందుతున్నాయా? దీనికి సమాధానం ఏదీ? అని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా సూపరిండెంట్ ఆప్ పోలీస్ విశాల్ గున్నీ, మరియు కస్టమ్స్ అధికారులు, జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా దీనిపై స్పందించి వాటిని నిర్మూలించాలని ప్రజలు కోరుతున్నారు

## ఈనెల 4న

# సుబ్బాలమ్మ నూతన ఆలాయం ప్రారంభం

అమలాపురం: స్థానిక గ్రామదేవత సుబ్బాలమ్మ నూతన ఆలయంలో విగ్రహప్రతిష్ఠ ఈనెల 4(ఆదివారం) న జరగనున్నట్లు ఆలయ ఈ.ఓ వి.వి.వి.ఎస్ఎన్ మూర్తి తెలిపారు. ఈఆలయ పునహప్రతిష్ఠ ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప చేతులమీదుగా ప్రారంబించనున్నట్లు ఆలయ చైర్మన్ పెద్దిరెడ్డి సాయి పుల్లయ్య నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా స్థానిక శాసన సభ్యులు అయితా బత్తుల ఆనందరావు వ్యవహరించనున్నారు. ఇప్పటి వరకూ దేవాంగుల వీధిలో వేంచేసి యున్న సుబ్బాలమ్మ ఆలయం శిధిలావస్థకు చేరుకోవడంతో, పలువురు భక్తులు ఇచ్చిన విరాళాలతోపాటు ప్రభుత్వం నిధులను మంజూరు చేసింది. ఈ ఆలయం సుమారు కోటి రూపాయల నిదులతో పునహనిర్మాణ పనులుచేసినాట్లు తెలిపారు. శనివారం 2-30నిలకు సుబ్బాలమ్మ అమ్మువారి ఊరేగింపు గ్రామోత్సవంతో పాటు పలు కార్యక్రమాలు సుదర్శనం వెంకట జనార్ధనాచార్యులు ఆద్వర్యంలో జరగనున్నట్లు తెలిపారు. ఈ ప్రతిష్ఠ కార్యక్రమంలో గౌరవ అతిధులుగా శాసన మండలి ఉపాసభాపతి రెడ్డి సుబ్రహ్మాణ్యం, దేవాదాయ మంత్రి పైడికొండల మాణిక్యాల రావు, కిమిడి వెంకట్రావు,పండుల రవీంద్రబాబు, మెట్ల రమణబాబు,చిక్కాల గణేష్ లతోపాటు పలువురు హాజరు కానున్నట్లు ఈ.ఓ వి.వి.వి. ఎస్ఎన్ మూర్తి తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కార లక్ష్యంగా ప్రజలముందుకు ప్రభుత్వ పాలన





యానాం : ప్రభుత్వ కార్యాలయాలకు ప్రజలు తిరగకుండా వారి సమస్యలను పరిష్కరించే లక్ష్యంగా ప్రజలముందుకు ప్రభుత్వ పాలన తీసుకువెళ్తున్నట్లు పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు అన్నారు. శుక్రవారం ఉదయం దరియాలతిప్ప, మధ్యాహ్నం దుమ్మేటిపేటలలో ప్రజలముందుకు ప్రభుత్వ పాలన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. ప్రజలు వారియొక్క సమస్యలను ఈ కార్యక్రమంలో తెలియజేస్తే దశలవారీగా వారి సమస్యలను పరిష్కరిస్తు వారితో నేరుగా మాట్లాడే కార్యక్రమానికి నూతనంగా శ్రీకారం చుట్టామన్నారు. ఎన్ని సమస్యలు ఉన్నా దరఖాస్తులో తెలియజేస్తే ఏ పనులు పరిష్కారం అయినవి తెలియజేస్తామని, మిగిలినవి ఎప్పటికి పూర్తిచేస్తామనే వివరాలు తెలియజేస్తామన్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు, తన వద్దకు ప్రజలు తిరగకుండా ఈ కార్యక్రమంతో పూర్తి భరోసా దొరుకుతుందన్నారు. యానాంలో రూ. 6 కోట్ల 23 లక్షలతో టైటిల్ లాక్ దగ్గర నుండి రాజీవ్ గాంధీ బీచ్‌లోని శివంబాత్ వరకు టూరిజం అభివృద్ధి పనులు శనివారం చేపట్టనున్నట్లు తెలిపారు. నవోదయ విద్యాలయ క్రీడా మైదానంలో రూ. 8 కోట్లతో సింథటిక్ ట్రాక్‌ను అలాగే గిరియంపేటలో రూ. 20 కోట్లతో క్రికెట్ స్టేడియంను నిర్మించనున్నామన్నారు. ఐలాండ్ భూములు 3, 5లలో కోట్లాది రూపాయల వ్యయంతో పర్యాటక అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఐ లాండ్ 5లో రూ. 92 కోట్లతో, 3 లో 3.80 కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు. గోదావరి వెంబడి ఏటిగట్టు రక్షణ పనులకు రూ. 139 కోట్లతో కేంద్రం అనుమతులు ఇచ్చిందని తొలత రూ. 20 కోట్లతో నిర్మాణపనులు చేపట్టామని, అయితే ఏటిగట్టు పనులకు ఎపి ఇరిగేషన్ అనుమతులు ఇవ్వకపోవడంతో పనులు జాప్యం జరుగాయన్నారు. ప్రస్తుతం ఎపి ప్రభుత్వం అనుమతులు ఇవ్వడంతో కేంద్రం ఇవ్వవలసిన నిధుల విడుదలకు అంగీకరించిందని ఏప్రిల్ ఈ నిర్మాణ పనులు ప్రారంభమవుతాయన్నారు. ఓఎన్‌జీసి పనులు గోదావరిలో చేపట్టేందుకు ప్రయత్నం చేస్తుందని దీనికి ఏ శాఖ నుండి కూడా అధికారులు అనుమతు ఇవ్వకూడదన్నారు. గతంలో జిఎస్‌టిసి ఒప్పందం ప్రకారం నిధులు విడుదల చేయాలని కొత్తగా ఒఎన్‌జిసి మత్స్యకారులు, రైతులకు నష్టపరిహారం ఇస్తామని ఒప్పందంకి వస్తే తప్ప పనులకు అనుమతులు ఇవ్వమన్నారు. గోదావరిలో ఎన్ని నెలలు పనిచేస్తే అన్ని నెలలకు మత్స్యకారులు, రైతులకు వారి అకౌంట్లకు డబ్బు జమాచేయాలన్నారు. ఇలాగ చేస్తే ప్రజలు, ప్రభుత్వం సహకరిస్తుందన్నారు. ఒఎన్‌జిసి ద్వారా సావిత్రినగర్, గిరియంపేట, దరియాలతిప్ప, దుమ్మేటిపేటలలోని నిరుద్యోగులకు ఉద్యోగఅవకాశాలు టిఎస్‌ఆర్ ఫండ్స్ ఇస్తేనే పనులు జరుగుతాయాన్నరు. ఈ నెల 18న పెట్రోలియం శాఖ మంత్రిని కలిసి ఇంటింటికి గ్యాస్ కనెక్షన్లు 10330 మందికి ఏడు సంవత్సరాల క్రితం జరిగిన అగ్రిమెంట్‌కు అనుమతులు ఇవ్వాలని. ఫిబ్రవరి 23న టెండర్లు పిలిచినా ఇప్పటి వరకు టెండర్లు అనుమతించకపోవడంతో పనుల జాప్యం జరిగిందన్నారు. గత నెల 15న ఈ సమస్యలపై కేంద్ర మంత్రితో మాట్లాడం జరిగిందన్నారు. జిఎస్‌టిసి, ఒఎన్‌జిసి నుంచి వచ్చే నిధులద్వారా ఈ గ్రామాల అభివృద్ధికి చర్యలు చేపడతామన్నారు. స్పెషల్ కాంపోండెంట్‌లో రూ. 1.3 కోటీ నిధులు మున్సిపాలిటీకి వచ్చాయన్నారు. మహిళలకు కార్పొరేషన్ ఏర్పాటుచేసి వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. కొబ్బరి, మామిడి, టమోటోల ఎగుమతులకు ఒక ప్రాజెక్టును ఏర్పాటుచేసి ప్రభుత్వం ద్వారా నిర్వహిస్తామన్నారు. సీతారాం నగర్ నుండి దరియాలతిప్ప నూకాలమ్మగుడి వరకు రూ. 1.50 కోట్లతో డ్రైనేజ్ ఆధునీకరణ పనులు చేపడుతున్నామన్నారు. పంట పొలాలకు సొసైటీ భూములకు రెండు పంటలు పండించే విధంగా పిల్లలంక నుండి ఇసుక కాలువ వరకు రూ. 24 కోట్లతో భూగర్భ పైపులైను పనులు చేపట్టడం జరిగిందన్నారు. ప్రకృతి వైపరిత్యాలవలన నష్టపోయిన ప్రజలకు గతంలో రూ. 4 వేలు ఇస్తామన్న హామీ వచ్చే బడ్జెట్‌లో నిధులు కేటాయించి అన్ని రేషన్ కార్డులకు ఏప్రిల్‌లో వారి అకౌంట్లకు జమచేస్తామన్నారు. ఎరుపురేషన్ కార్డులు తగ్గిస్తే ఊరుకొనేది లేదన్నారు. ప్రజలకు అన్ని సదుపాయాలు కల్పించే దిశగా ప్రభుత్వం పనిచేయాలని ఉన్నవాటిని తగ్గిస్తే వారు ఇబ్బందులకు గురుఅవుతారని వారి తరుపున ఉంటానన్నారు. పేదలకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు ఏడాదికి రూ. 5 లక్షలు కేటాయించేలా నిధులు కేటాయిస్తామన్నారు. ప్రజలకు అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరిస్తు తన దృష్టికి తీసుకురావాలన్నారు.

ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ జి. గౌరీసరోజ, ప్రజా పనుల శాఖ ఇఇ రాందాసు, రెవెన్యూశాఖ డిప్యూటీ తహసీల్దారు సైజు, విద్యుతఽ శాఖ టి. వీరరాఘవరావు, జెఇ ఎంవివిఎసఽ మూర్తి, వివిధ శాఖ, సిఐ గిడ్ల సత్యనారాయణ, వివిధ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవులకు కేటాయించిన

# శ్మశానవాటిక స్థలాన్నివెంటనే అప్పగించాలి



విశాఖపట్నం : విశాఖ నగరంలో ప్రభుత్వం విశాఖపట్నం క్రిస్టియన్ సెమిట్రీ బోర్డుకు శ్మశానవాటికకు కేటాయించిన స్థలాన్ని వెంటనే అప్పగించాలని విశాఖపట్నం క్రిస్టియన్ సెమిట్రీస్ బోర్డు అధ్యక్ష, కార్యదర్శులు జార్జ్ చీడి, జి.మాథ్యూ పీటర్‌లు తెలిపారు. సెమిట్రీ బోర్డులో సుమారు 2000 సంఘాలు నమోదు చేయబడ్డాయి రిజిష్టర్డ్ టైటిల్‌తో 200 సంవత్సరాలకు పైబడిన చారిత్రాత్మకమైన మూడు సమాధుల స్థలాలున్నాయని తొలి సమాధుల దొడ్డి 1619 నుంచి వుందని, రెండవది రెజిమెంటల్ లైన్స్ జగదాంబ జంక్షన్‌లోని 1800 సంవత్సరాల నాటిదని, మూడవది 1805లో ప్రారంభమై విదేశీయుల సమాధులతోపాటు విశాఖ వాస్తవ్యులు కూడా వాడబడుతున్న జివిఎంసి పక్కన గల సమాధులు వాల్తేరు సెమెట్రి ఉందని వివరించారు. వీటిలోని స్థలం సమాధులు చేయడానికి అయిపోయిందని 2003లో ప్రభుత్వానికి తెలియజేశామని అయితే 2013లో దీనిపై ప్రభుత్వం స్పందించి 2016లో గుర్తించబడిన స్థలం కలెక్టర్ ద్వారా ప్రొసీడింగ్స్ ఆర్డర్స్ కూడా మే నెల 18వతేదీన ఇవ్వడం జరిగిందన్నారు. అయితే అదే స్థలంపై ఏప్రిల్ 2016, 4వ తేదీన స్టే ఆర్డర్ ఉన్నదని అన్న విషయాన్ని జివిఎంసి అధికారులు తమకు తెలియజేయడం ఆశ్చర్యానికి గురి చేసిందన్నారు. ఈ విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును కలవగా 2014లో ఇచ్చిన వాగ్దానం ప్రకారం క్రైస్తవుల కోసం సమాధాల భూమి కేటాయించడంపై తెలియజేయగా సమస్య వివరించగా ప్రత్యామ్నాయ స్థలాన్ని కేటాయించాలని కలెక్టర్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశించారని తెలిపారు. ఆ మీదట కలెక్టర్ చర్య తీసుకొని ప్రత్యామ్నాయ స్థలాన్ని కేటాయించడం జరిగిందని త్వరలోనే ఇస్తామని చెప్పిన అధికారులు కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం వాల్తేరు సెమెట్రీలో ఒకే గోతిలో 5 సమాధులు చేయాల్సిన దుస్థితి నెలకొందని తెలిపారు. కనుక వెంటనే ప్రభుత్వం స్పందించి క్రైస్తవుల సమాధుల కోసం స్థలాన్ని వెంటనే అప్పగిస్తే క్రైస్తవులంతా ప్రభుత్వానికి కృతజ్ఞులతులై ఉంటామని తెలిపారు.

# చిత్రభాను

## శ్రీదేవికి భారతరత్న ఇవ్వాలి

### సంతాప సభలో ఊర్వశి శారద వినతి



అభినయంతోపాటు అందానికి కూడా నిర్వచనం చెప్పిన శ్రీదేవికి భారతరత్న ఇవ్వాలని అలనాటి నటి ఊర్వశి శారద కోరారు. నగరంలోని ఆస్కా ఆధ్వర్యంలో కృష్ణా సమావేశ మందిరంలో గురువారం రాత్రి ప్రముఖ నటి శ్రీదేవి సంతాప సభ నిర్వహించారు.

ఈ స3దర్భంగా ఆమెకు ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా శారద మాట్లాడుతూ... వయసులో తప్ప మిగిలిన అన్నింటిలోనూ నా కంటే శ్రీదేవి గొప్ప స్థాయికి చేరుకుంది. మల్లమ్మకథ చిత్రంలో తనతోపాటు కలిసి నటించడం నాకు దక్కిన భాగ్యం. కార్తీకదీపం చిత్రంలో తన నటనతో నన్ను, శోభన్‌బాబును నిలబెట్టేసింది. ఆమెను మేమంతా పప్పీ అని పిలిచేవాళ్లం. ఆ కోహినూరు వజ్రానికి భారతరత్న ఇవ్వాలని పేర్కొన్నారు.

కార్యక్రమంలో తెలుగు ప్రముఖులైన ఆస్కా సభ్యులు సాలూరి వాసూరావు, కోశాధికారి రామ్మోహన్, జేకే రెడ్డి, వెన్నెల కంటి, కాట్రగడ్డ ప్రసాద్, కాట్రగడ్డ మురారి, ద్రావిడదేశం అధ్యక్షుడు కృష్ణారావు, శ్రీదేవి బంధువైన రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆస్కా శాశ్వత సభ్యురాలైన శ్రీదేవి తన అభినయం, అందతో ప్రపంచవ్యాప్తంగా అభిమానులను సంపాదించుకున్నారని తెలిపారు. మూడు తరాల నటులతో కలసి ఆడిపాడిన ఏకైక నటిగా ఆమె ప్రత్యేక చాటారని కొనియాడారు. చిన్నవయసులోనే ఈ లోకం నుంచి విడిచిపోవడం తీరని లోటన్నారు. వెన్నెకంటి మాట్లాడుతూ మూడు సార్లు ఊర్వశి అవార్డును అందుకున్న శారద తనకంటే చిన్నవారైన శ్రీదేవికి నటనా మెలుకువలు నేర్పినా... ఏమాత్రం వాటి గురించి చెప్పకుండా శ్రీదేవి గొప్పతనాన్ని చాటినందుకు చేతులు జోడించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరూ శ్రీదేవితో తమకున్న అనుబంధాలను గుర్తుచేసుకున్నారు. శ్రీదేవి ఆత్మకు శాంతి కలగాలని, అందరూ కలసి ఆమె కుమార్తెలకు మంచి భవిష్యత్తుకోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ లాంఛనాలతో శ్రీదేవి అంత్యక్రియలు చేసినందుకు మహారాష్ట్ర ప్రభుత్వం, ప్రధాని మోదీకి ఈ సందర్భంగా వక్తలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు శ్రీదేవి నటించిన చిత్రాల నుంచి పాటలు ఆలపించారు.

## రంగస్థలం నుండి రెండో పాట.. రంజుగా ఉందే !!




రంగస్థలానా.. అంటూ సాగిన రెండో సాంగ్‌ను కొద్దిసేపటి క్రితం విడుదల చేశారు. పూర్తిగా సాంప్రదాయ సంగీత వాద్యాలతో స్వరపరిచిన ఈ జానపదపాట శ్రోతలను ఉర్రూతలూగిస్తుంది.

దర్శకుడు సుకుమార్ ఈ చిత్రాన్ని 1985 కాలం నాటి గ్రామీణ నేపథ్యంలో తెరకెక్కిస్తున్నారు.

వేరుశనగ కోసం మట్టిని తవ్వితే.. ఏకంగా తగిలిన లంకె బిందెలాగ ఎంత సక్కగున్నావే లచ్చిమీ .. చింత చెట్టు ఎక్కి చిగురు కొయ్యబోతే చేతికి అందిని చందమామ లాగ ఎంత సక్కగున్నావే... లచ్చిమీ.. అంటూ రంగస్థలం మూవీలో తొలిపాటతో సంగీత ప్రియులను ఆకట్టుకున్న దేవీశ్రీ ప్రసాద్ రంగ రంగ

రామ్‌చరణ్, సమంత జంటగా నటించిన ఈ సినిమాలో జగపతిబాబు, ఆది, అనసూయ కీలకపాత్రలు పోషిస్తున్నారు. మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ ఎరినేని, రవిశంకర్ ఎరినేని, మోహన్ చెరుకూరి అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రం మార్చి 30న విడుదల కానుంది.

## వైఎస్ఆర్ బయోపిక్‌కి టాప్ హీరో గ్రీన్ సిగ్నల్!





దివంగత నేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి జీవిత ఆధారంగా తెరకెక్కుతున్న బయోపిక్ మూవీలో హీరో ఎవరన్నదానిపై క్లారిటీ వచ్చింది. ఈ మూవీలో మొదట రాజశేఖర్ నటిస్తున్నట్లు వార్తలు రాగా.. ఆ తరువాత నాగార్జున ఈ మూవీలో నటిస్తున్నట్లు వార్తలు వచ్చాయి. అయితే ఇటీవల క్రేజీ ప్రాజెక్ట్‌లో మలయాళ సూపర్ స్టార్ మమ్ముట్టి కోసం ప్రయత్నాలు జరుగుతున్నట్టుగా వచ్చిన వార్తల నేపథ్యంలో ఆయన్ని ఫైనల్ చేసినట్టు సమాచారం.

ఇటీవల హిందీలో ధోనీ, సచిన్, మహవీర్ సింగ్‌ల జీవితాలపై బయోపిక్ చిత్రాలు రాగా.. తెలుగులో ఎన్టీఆర్, సావిత్రి, పుల్లెల గోపీచంద్, సైరా నరసింహారెడ్డిలపై కూడా సినిమాలు సిద్ధమవుతున్నాయి. లేటెస్ట్‌గా ఈ బయోపిక్ చిత్రాల లిస్ట్‌లోకి చేరారు మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వరుసగా రెండుసార్లు ముఖ్యమంత్రిగా ఎన్నికైన ఆయన అకాల మరణం చెంది మహానేతగా గుర్తింపు పొందిన వైఎస్ఆర్ జీవిత చరిత్రను మూవీగా మలిచేందుకు ఆనందోబ్రహ్మ దర్శకుడు మహి వి. రాఘవ స్క్రిప్ట్ పనుల్లో బిజీగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌లో వైఎస్ఆర్ పాత్రలో నటించేందుకు మలయాళ సూపర్ స్టార్ మమ్ముట్టి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు తెలుస్తోంది.

ఎన్నికల ముందు అత్యంత కీలకమైన ప్రాజెక్ట్‌ను డీల్ చేస్తున్న మహి రాఘవ ఈ చిత్రానికి సంబంధించిన అవుట్ పుట్స్ కోసం గట్టి ప్రయత్నాలే చేస్తున్నారు. వైఎస్ఆర్ చిత్రాన్ని తెరకెక్కించే అంశంపై అనుమతుల కోసం వైఎస్ ఆర్ తనయుడు.. వైసీపీ అధినేత వైఎస్ జగన్‌ను కూడా కలిసేందుకు మహి రాఘవ ప్రయత్నిస్తున్నాడట. అయితే ఈ చిత్రంలో జగన్ పాత్ర కూడా ఉండబోతున్నట్టు సమాచారం. అయితే జగన్ పాత్ర కోసం ఎవర్ని తీసుకుంటా రన్నది ఆసక్తిగా మారింది.

ఒకవైపు ఎన్టీఆర్ బయోపిక్ చిత్రాన్ని 2019 ఎన్నికల్లో ప్రధాన అస్త్రంగా ఉపయోగించుకునేందుకు ఎన్నికల ముందే ఈ చిత్రాన్ని రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తోంది అధికార టీడీపీ. ఈ చిత్రంలో బాలయ్య లీడ్ రోల్ చేస్తున్నట్లు వార్తలు రాగా అధికారికంగా ధృవీకరించలేదు. ఇక వైఎస్ఆర్ బయోపిక్ మూవీని కూడా ఎన్నికల ముందే రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తుండటంతో బాక్సాఫీస్ వద్ద సినీ, పొలిటికల్ వార్ తప్పేట్లు లేదు. త్వరలోనే వైఎస్ఆర్ బయోపిక్ మూవీపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది. అయితే ఈ మూవీకి యాత్ర అనే టైటిల్ ప్రచారంలో ఉంది.

## ఆ వివాదాస్పద పాత్రలో అనుష్క!



బాలా డైరెక్షన్‌లో తమిళ స్టార్ హీరో భార్య జ్యోతిక నటించిన సినిమా నాచియార్. ఈ సినిమా మంచి టాక్ అందుకుంది. ఈ సినిమాను తెలుగులో రీమేక్ చేయనున్నారని సమాచారం. తెలుగు రైట్స్‌ను ప్రముఖ నిర్మాత కల్పనా కోనేరు సొంతం చేసుకున్నారని తెలుస్తోంది. అయితే జ్యోతిక పాత్రలో అనుష్క నటించనుందని సమాచారం. ఈ సినిమాలోని జ్యోతిక పాత్రపై చాలా విమర్శలొచ్చాయి. నాచియార్ టీజర్ రిలీజ్ అయిన వెంటనే తమిళనాడులో పెద్ద దుమారమే చెలరేగింది. ఈ సినిమాలో ఆమె పోలీసాఫీసర్ పాత్రలో నటించారు. ఈ సినిమాలో జ్యోతిక చెప్పిన డైలాగ్స్ చాలా వివాదాస్పదమయ్యాయి. ఈ డైలాగ్స్ మహిళలను కించపరిచేలా ఉన్నాయని వివాదం చెలరేగింది. ఆమె సంభాషణలపై నెటిజన్లు, విమర్శకులు విరుచుకు పడ్డారు. ఇప్పుడు ఈ పాత్రలో అనుష్క నటించనుందని టాక్. దీనికి సంబంధించి అధికారిక ప్రకటన వెలువడితే కానీ క్లారిటీ రాదు.

## కాలా తెలుగు టీజర్ వచ్చేసింది



అభిమానులు ఎంతగానో ఎదురు చూస్తున్న కాలా చిత్ర టీజర్ కొద్ది సేపటి క్రితం విడుదలైంది. పా రంజిత్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్ర తమిళ టీజర్ గత రాత్రి విడుదల చేయగా, తెలుగు, హిందీ భాషలకి సంబంధించిన టీజర్ కొద్ది సేపటి క్రితం విడుదల చేశారు. "కాలా అంటే ఎవరు.. కాలుడు కరికాలుడు. గొడవపడైనా సరే కాపాడేవాడు.." అంటూ రజనీ గురించి ఇంట్రడక్షన్ ఉంది. 'నలుపు.. శ్రమజీవుల వర్ణం.. మా వాడకొచ్చి చూడు.. మురికంతా ఇంద్రధనుస్సులా కనిపిస్తుంది' .' కాలా అంటే నలుపు.. చావుకే దేవుడు', 'క్యారే.. షట్టింగా' అనే డైలాగ్స్ ఆకట్టుకుంటున్నాయి. మాఫియా డాన్‌గా కరికాలన్ పాత్రలో రజనీకాంత్ అదరగొట్టారు. వండర్ బార్ ఫిలింస్ పతాకంపై ధనుష్ నిర్మాణంలో రూపొందుతున్న ఈ చిత్రం ఏప్రిల్ 27న విడుదల కానుంది. నానా పటేకర్ డైలాగ్‌తో మొదలైన టీజర్ యూట్యూబ్‌లో సెన్సేషన్ క్రియేట్ చేస్తుంది.

రజనీకాంత్ 164వ చిత్రంగా రూపొందుతున్న ఈ సినిమాలో రజనీకాంత్ భార్యగా సీనియర్ నటి ఈశ్వరీ రావ్, కొడుకు పాత్రలో దిలీపన్ నటిస్తున్నాడు. తమిళ నటుడు సముద్రఖని, నానా పటేకర్, బాలీవుడ్ బ్యూటీ హూమా ఖురేషి, హిందీ నటి అంజలి పాటిల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## రివ్యూ : పరి



బాలీవుడ్ పరిశ్రమలో మంచి నటిగానే కాదు నిర్మాతగానూ గుర్తింపు తెచ్చుకున్నారు అనుష్క శర్మ. ఆమె నటించిన సినిమాలు దాదాపు అన్నీ మంచి టాక్ అందుకున్నవే. ఎన్‌హెచ్ 10 చిత్రంతో నిర్మాతగా మారారు. నటిగా, నిర్మాతగా తొలి చిత్రంతోనే మంచి విజయం అందుకున్నారు. ఆ తర్వాత ఫిల్లౌరీ అనే సినిమాను నిర్మించారు. కొత్త కాన్సెప్ట్‌తో వచ్చిన ఈ సినిమా కూడా మంచి టాక్ అందుకుంది. ఇప్పుడు పరి అంటూ ఎప్పుడూ చూడని గెటప్‌లో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. ఈ సినిమాకి సంబంధించి రోజుకో పోస్టర్, టీజర్ విడుదల చేస్తూ ప్రేక్షకులను భయపెట్టించారు అనుష్క. సాధారణంగా అగ్రకథానాయికలు ఇలాంటి పాత్రల్లో నటించడానికి మొగ్గు చూపరు. అలాంటిది అనుష్క కొత్తగా ఉంటుందని ప్రయత్నించారు. మరి అంచనాలకు తగ్గట్టే సినిమా ప్రేక్షకులను ఆకట్టుకుందా? తెలుసుకుందాం.

**కథేంటంటే:** అర్నబ్ (పరంబాత్రా చట్టర్జీ) ఓరోజు రాత్రి కారులో వెళుతుండగా ప్రమాదవశాత్తు రుక్సానా (అనుష్క శర్మ) తల్లిని ఢీకొంటాడు. దాంతో ఆమె అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోతుంది. తాను చేసిన తప్పును సరిదిద్దుకోవాలనుకుంటాడు. ఇందుకోసం రుక్సానాకు తోడుగా ఉంటూ అన్నీ తానై చూసుకుంటాడు. కానీ అర్నబ్‌కు అప్పటికే పియాలీ(రీటాభరీ చక్రవర్తి)తో నిశ్చితార్థం జరుగుతుంది. మరోపక్క ప్రొఫెసర్(రజత్ కపూర్) రుక్సానాను హతమార్చడానికి ఆమెను వెతుకుతుంటాడు. ఈ నేపథ్యంలో రుక్సానా దెయ్యంలా మారుతుంది. ఆమె కారణంగా అర్నబ్‌కు కష్టాలు మొదలవుతాయి. రుక్సానా ఎందుకు దెయ్యంగా మారాల్సి వచ్చింది? ప్రొఫెసర్ ఎందుకు రుక్సానాని చంపాలనుకుంటున్నాడు? రుక్సానా కోసం అర్నబ్..పియాలీని వదిలేశాడా? వంటివి తెలుసుకోవాలంటే సినిమా చూడాల్సిందే.

**ఎలా ఉందంటే:** ఇది నూటికి నూరు పాళ్లు హారర్ నేపథ్యంలో సాగే సినిమా. ఈ కథ ఫెయిరీ టేల్ కాదు అంటూ పోస్టర్లే చెబుతున్నాయి. క్యాప్షన్‌కు తగ్గట్టుగానే సినిమాను తెరకెక్కించాడు ప్రోసిత్ రాయ్. తొలి సినిమానే అయినా దర్శకుడు కథను చక్కగా రాసుకున్నాడు. దెయ్యం సన్నివేశాలు వెన్నులో వణుకు పుట్టించేలా ఉన్నాయి. సినిమా చూస్తున్నంత సేపు ప్రేక్షకుడు భయంతో కళ్లుమూసుకునేలా సన్నివేశాలు తెరకెక్కించారు. అందుకు దీటుగానే నేపథ్య సంగీతం ఉంది. ప్రథమార్థంలోనే అసలు కథను నడిపించాడు. ద్వితీయార్థంలో మాత్రం కొన్ని సాగదీత సన్నివేశాలతో సరిపెట్టుకున్నారు. అయినా తర్వాత ఏం జరుగుతుందో..? అన్న ఆరాటం ప్రేక్షకుడికి ఆ లోటు తెలిసేలా చేయదు. అక్కడక్కడా వచ్చే ట్విస్ట్‌లు బాగుంటాయి. మొత్తానికి బాలీవుడ్‌లో వచ్చిన రాజ్, భూత్ వంటి సినిమాల్లాగే పరి ఓ మంచి హారర్ చిత్రంగా ప్రేక్షకులకు గుర్తుండిపోతుంది.

ఎవరెలా చేశారంటే: ఇందులో అనుష్క పాత్రే కీలకం. అమాయకంగా ఏడిపిస్తూ..భయంకరంగా హడలగొడుతూ రెండు కోణాల్లోనూ చక్కగా నటించింది. ఈ సినిమాతో ఆమె స్టార్‌డమ్ మరో మెట్టుకు చేరుతుందని చెప్పొచ్చు. పరంబాత్రా అద్భుతంగా నటించాడు. ఈ సినిమాతో ఆయనకి బాలీవుడ్‌లో మరిన్ని మంచి అవకాశాలు వస్తాయనడంలో సందేహం లేదు. భయంకరమైన ప్రొఫెసర్ పాత్రలో రజత్ కపూర్ కూడా బాగా నటించాడు. రీటాభరీ కూడా ఆమె పాత్రకు తగ్గట్టు బాగానే నటించారు.

## నిధి అన్వేషణలో గులేబకావళి



ప్రభుదేవా, హన్సిక జంటగా నటించిన తమిళ చిత్రం గులేబకావళి. కల్యాణ్ దర్శకత్వం వహించారు. సీనియర్ నటి రేవతి ఓ శక్తివంతమైన పాత్రలో నటించారు. ఈ చిత్రం సంక్రాంతికి విడుదలై సంచలన విజయాన్ని నమోదు చేసుకుంది. కాగా ఇప్పుడు ఈ చిత్రాన్ని అదే పేరుతో సురక్ష్ ఎంటర్‌టైన్‌మెంట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పతాకంపై మల్కాపురం శివకుమార్ తెలుగులోకి అనువదిస్తున్నారు. ఈ నెల 16న తెలుగు ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా నిర్మాత చిత్ర విశేషాలు తెలియజేస్తూ తమిళంలో ఘనవిజయం సాధించిన ఈ చిత్రం తప్పకుండా తెలుగు ప్రేక్షకులకు నచ్చుతుందనే విశ్వాసంతో తెలుగులోకి అనువదిస్తున్నాను.

గులేబకావళి అనే గ్రామంలో నిక్షిప్తమైన నిధి కోసం జరిగే అన్వేషణ నేపథ్యంలో ఈ కథ కొనసాగుతుంది. పూర్తి వినోదాత్మకంగా రూపొందిన ఈ చిత్రంలో ప్రతి సన్నివేశం ఆసక్తికరంగా వుంటుంది. ఇండియన్ మైఖేల్ జాక్సన్ ప్రభుదేవా నృత్యాలు, నటన ప్రధాన హైలైట్‌గా వుంటుంది అని తెలిపారు. ప్రభుదేవా, హన్సిక, రేవతి, మన్సూర్ అలీఖాన్, మధు, ఆనంద్‌రాజ్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి స్టంట్స్: పీటర్ హెయిన్స్, సంగీతం: వివేక్ మెర్విన్, కెమెరా: ఆర్ఎస్ ఆనంద్‌కుమార్, ఆర్ట్: కదీర్, పాటలు: సామ్రాట్, దర్శకత్వం: కల్యాణ్, నిర్మాత: మల్కాపురం శివకుమార్.

# ధోనీ అనుభవాన్ని వెలకట్టలేం

## టీమిండియా కోచ్ రవిశాస్త్రి



న్యూఢిల్లీ: టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీకి ఉన్న అనుభవం వెలకట్టలేనిదని, దానిని మార్కెట్లో కొనలేమని టీమిండియా కోచ్ రవిశాస్త్రి పేర్కొన్నాడు. ధోనీ అనుభవం కొనడానికి, అమ్మడానికి సాధ్యం కానిదని పేర్కొన్నాడు. అనుభవానికి ప్రత్యామ్నాయం ఉండదు. మార్కెట్‌లో దానిని కొనలేం, అమ్మలేం అని రవిశాస్త్రి పేర్కొన్నాడు. వన్డేల్లో ధోనీ ప్రపంచంలోనే అత్యుత్తమ ఆటగాడైనా ఒదిగి ఉండడం ఆయన స్వభావమన్నాడు. అతడి కున్న ఫిట్‌నెస్ లెవల్స్ గొప్పవన్నాడు. డెత్ ఓవర్లలో ధోనీలా ఆడేవారు కొందరే ఉన్నారన్నాడు. గేమ్ ఫినిషింగ్ విషయానికి కానీ, చివరి ఓవర్లలో బ్యాటింగ్ చేయడంలో కానీ దిట్ట అయిన వారు చరిత్రలో అతి కొద్దిమందే ఉన్నారని ప్రశంసించాడు.

భారత క్రికెట్ చరిత్రలో ధోనీ ఒక అధ్యాయం. క్రికెట్‌లో అడుగుపెట్టినప్పటి నుంచి నేటి వరకు తానేంటో ప్రతీసారి నిరూపించుకుంటూ వస్తున్నాడు.

విండీస్ పర్యటన తర్వాత ధోనీ ఆటతీరుపై విమర్శలు వచ్చినా కెప్టెన్ కోహ్లీ అండగా నిలిచాడు. ఇక హెడ్ కోచ్ రవిశాస్త్రి అయితే ధోనీకి పూర్తి మద్దతు ప్రకటించాడు. ఇటీవల దక్షిణాఫ్రికాతో ముగిసిన టీ20 సిరీస్‌లో ధోనీ అద్భుతంగా రాణించాడు.

# శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లు విడుదల



తిరుమల : తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టిక్కెట్లను తితిదే విడుదల చేసింది. జూన్ నెలకు సంబంధించిన 56,424 ఆర్జిత సేవా టిక్కెట్లను తితిదే వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. ఇందులో 11,149 సేవా టిక్కెట్లను ఆన్‌లైన్‌లో డిప్ విధానానికి కేటాయించారు. సుప్రభాత సేవకు 7854, తోమాల 120, అర్చన 120, అష్టదళ పాదపద్మారాధన సేవకు 180, నిజపాద దర్శనానికి 2875 టిక్కెట్లను కేటాయించారు.

సాధారణ పద్ధతిలో కల్యాణోత్సవానికి 10,875 , ఊంజల్ సేవకు 2900, వసంతోత్సవానికి 9890, సహస్ర దీపాలంకరణ సేవకు 14,250, విశేష పూజకు 1,125 టిక్కెట్లను అందుబాటులో ఉంచారు. డిప్ పద్ధతిలో ఉన్న టిక్కెట్ల నమోదుకు నాలుగు రోజులపాటు అవకాశం కల్పించారు.

## స్మార్ట్ సిటీ ముఖద్వారంగా

# అచ్చంపేట సెంటర్

- రూ.1.26కోట్లతో సుందరీకరణ
- డివైడర్లు ... సెంటర్ లైటింగ్ నిర్మాణానికి శ్రీకారం



కాకినాడ రూరల్ : కాకినాడ స్మార్ట్ సిటీగా రూపుదిద్దుకుంటున్న తరుణంలో అటు నగరానికీ ఇటు పోర్టుకీ ముఖద్వారంగా అచ్చంపేట సెంటర్‌ను రూపొందిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్ర బాబు నాయుడు పేర్కొన్నారు.

రూ.1.26 కోట్లతో నిర్మించనున్న డివైడర్లు, సెంటర్ లైటింగ్ పనులకు అచ్చంపేట సెంటర్లో ఆయన శంఖు స్థాపన చేశారు. కాకినాడ రూరల్ మండలం, సామర్లకోట మండలం మధ్యస్థంగా ఉన్న అచ్చంపేట సెంటర్‌ను ఆధునీకరించి విశాలంగా తీర్చి దిద్ది మార్పుచేస్తూ కాకినాడ స్మార్ట్ సిటీకి ముఖద్వారంగా ఇది నిలుస్తుందన్నారు. అంతేకాక సామర్లకోట ఎడిబి రోడ్డు నుంచి అచ్చంపేట సెంటర్లు కలుపుతూ లైట్ హౌస్ మీదుగా పోర్టును చేరుకొనేందకు కూడా ఇది ముఖద్వారంగా నిలుస్తుందన్నారు. గోదావరి అర్బన్ డవలెప్‌మెంట్ అథారటీ (గుడా)నుంచి ఈ నిధులను కేటాయించినట్లు సీయం చెప్పారు.

సెంటర్ లైటింగ్, డివైడర్ల వలన అచ్చంపేట సెంటర్ రూపురేఖలు మారిపోయి స్మార్ట్ సిటీకి గుండెకాయలా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు, రూరల్ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నీరవ్ దగ్గర నుంచి రుణం వసూలు చేయొద్దు

## స్టాక్‌హోల్డర్స్‌కు యూఎస్ కోర్టు ఆదేశం



వాషింగ్టన్: ప్రముఖ వజ్రాల వ్యాపారి నీరవ్ మోదీకి అమెరికా కోర్టులో ఊరట లభించింది. ఆయనకు చెందిన ఫైర్‌స్టార్ డైమండ్ సంస్థ అమెరికాలోని కోర్టులో దివాలా పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. శుక్రవారం దీనికి సంబంధించిన విచారణను న్యాయస్థానం చేపట్టింది. రుణదాతలు నీరవ్ దగ్గర నుంచి రుణాలను ఇప్పుడే వసూలు చేయొద్దని.. అతడి మీద ఎటువంటి ఒత్తిడి తీసుకురావద్దని ఆదేశిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు రెండు పేజీల నివేదికను విడుదల చేసింది.

ఈ నివేదిక ప్రకారం నీరవ్‌కు రుణాలు ఇచ్చిన రుణదాతలు ఆయన దగ్గర నుంచి డబ్బులు తిరిగి తీసుకోవడం కుదరదు. ఆయన ఆస్తులను స్వాధీనం చేసుకోవడం వంటివి చేయకూడదు. నీరవ్‌పై రుణదాతలు ఎటువంటి చట్టపరమైన చర్యలు తీసుకునే పిటిషన్లు దాఖలు చేయకూడదు. రుణం చెల్లించాల్సిందిగా రుణగ్రహీతకు ఫోన్, మెయిల్ చేసి డిమాండ్ చేయకూడదు. కోర్టు ఉత్తర్వులను ధిక్కరించి ఎవరైనా నీరవ్ ఫైర్‌స్టార్ సంస్థ ఆస్తులను స్వాధీనం చేసుకోవాలని ప్రయత్నిస్తే.. రుణదాతలపై చట్టపరంగా చర్యలు తీసుకోవాల్సి వస్తుందని కోర్టు హెచ్చరించింది. దీనికి సంబంధించిన నివేదికను నీరవ్‌కు రుణాలు ఇచ్చిన స్టాక్ హోల్డర్స్‌కు పంపించింది.

పంజాబ్ నేషనల్ బ్యాంక్ రూ.12వేల కోట్ల కుంభకోణంలో ప్రధాన నిందితుడిగా ఉన్న నీరవ్ మోదీకి చెందిన ఫైర్‌స్టార్ డైమండ్ సంస్థ ఈనెల 26న అమెరికాలోని కోర్టులో దివాలా పిటిషన్ దాఖలు చేసింది. పునర్వ్యవస్థీకరణకు వీలు కల్పించే ఛాప్టర్ 11 (అమెరికా) నిబంధనల ప్రకారం ఫైర్‌స్టార్ డైమండ్ సంస్థ దీన్ని నమోదు చేసింది. వ్యాపారాన్ని సజీవంగా నిలుపుకోవడంతో పాటు రుణదాతలకు అప్పులు తిరిగి చెల్లించే వెసులుబాటు కోసం ఓ ప్రణాళికను ప్రతిపాదిస్తూ ఈ తరహా పిటిషన్‌ను దాఖలు చేస్తారు. మరోవైపు ఈ కంపెనీని కొనుగోలు చేసేందుకు అమెరికాలో పలు కంపెనీలు ఆసక్తి కనబరుస్తున్నట్లు తెలుస్తోంది.

# హైదరాబాద్ ఐఐటీ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం



సంగారెడ్డి: హోలీ సంబరాల వేళ .. సంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసు కుంది. ఆనందంగా సంబరాల్లో పాల్గొని తిరిగి వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. కందిలోని హైదరాబాద్ ఐఐటీ క్యాంపస్ వద్ద ఆర్టీసీ బస్సు, కారు పరస్పరం ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఐదుగురు మృత్యువాతపడ్డారు. జహీరాబాద్ నుంచి పటాన్ చెరు వెళ్తున్న బస్సును వేగంగా వెళ్తూ కారు ఢీకొట్టడంతో జరిగిన ఈ ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, ఆస్పత్రికి తరలిస్తుండగా మరో ఇద్దరు మృతి చెందారు. శ్రీనివాస్ అనే వ్యక్తి గాయపడ్డారు. వీరంతా పటాన్ చెరు మండలం రుద్రారంలో నిర్వహించిన హోలీ సంబరాల్లో పాల్గొని వస్తున్నారు. కారును ఢీకొట్టిన అనంతరం బస్సు రోడ్డుపక్కకు దూసుకెళ్లడంతో బస్సులో పలువురికి గాయాలయ్యాయి.మృతులు ఓ ప్రింటింగ్ ప్రెస్‌కు చెందిన యజమాని, అతడి సహాయకులుగా తెలుస్తోంది.

మృతులు వెంకట్‌రెడ్డి, మహేశ్వర్, నాగరాజు, నరేందర్, వెంకట్ సంగారెడ్డి పట్టణానికి చెందినవారిగా గుర్తించారు. ఈ ప్రమాదంలో కారు నుజ్జునుజ్జయింది. ప్రమాదం తీవ్రత కారణంగా మృతదేహాలు కారులో చిక్కుకుపోయాయి. వెలికితీసేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. బస్సులో కొందరు ప్రయాణికులకు గాయాలు కావడంతో వారిని చికిత్సనిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

గ్రామీణ ఎస్సై యాదవ రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు ఆసుపత్రి వద్ద మృతుల బంధువుల ఆర్తనాదాలు అక్కడి వారిని కలిచివేశాయి.

# ఘనంగా హోలీ సంబరాలు

## సాగరతీరంలో యువతీయువకుల కేరింతలు





ఎంవీపీ కాలనీలో జరిగిన హోలీ వేడుకలలో పాల్గొన్న రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు లాలం భాస్కర్, బొడ్డేటి కాశీ విశ్వనాథ్ తదితరులు.

విశాఖ బీచ్‌లో యువతీ,యువకులు సెల్ఫీ తీసుకున్న దృశ్యం







విశాఖపట్నం జిల్లా స్పెషల్ పార్టీ పోలీసులతో జిల్లా ఎస్పీ రాహుల్ దేవ్ శర్మ, కుటుంబ సభ్యులతో హోలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. స్పెషల్ పార్టీ పోలీసులు మరియు ఆర్మ్‌డ్ రిజర్వ్ సిబ్బంది, అధికారులైన సిద్దార్థ కౌషల్. అదనపు ఎస్.పీ. ఆపరేషన్స్, జీ.శ్రీకాంత్ అదనపు ఎస్.పీ. పరిపాలన పీ.నాగేశ్వరరావు, ఎమ్.వీ. రమణ, ఎల్.మన్మథరావు రిజర్వ్ ఇన్‌స్పెక్టర్స్, క్యాంప్ ఆఫీసు సిబ్బంది మరియు ఎమ్.వీ. శ్రీనివాస్ పి.ఏ. తదితరులు పాల్గొని పాటలకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ ఆనందించారు.

శ్రీమతి సాక్షి శర్మ, ఎస్.పీ. కలసి కార్యాలయ సిబ్బందికి స్వయంగా రంగులు జల్లి హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు.



స్వాతి ప్రోపర్టీస్ ఆధ్వర్యంలో ఘనంగా హోలీ సంబరాలు నిర్వహించారు. స్వాతి ప్రమోటర్స్ చైర్మన్ మేడపాటి కృష్ణారెడ్డి పాల్గొని ఈ వేడుకలు ప్రారంభించారు. ఈ వేడుకల్లో స్వాతి ప్రమోటర్స్ సిబ్బంది పాల్గొన్నారు.




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com